విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 19 అక్టోబరు 2024 8 పేజీలు

అత్యవసర సేవల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎన్టీఆర్ వైద్య సేవా, ఈహెచ్ఎస్ పేషెంట్లకు నగదు రహిత వైద్యం అందేలా అన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని, అత్యవసర సేవల నందు వైద్యులు తప్పని సరిగా అందుబాటులో వుండేలా చూడాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ హెచ్చరించారు. శుక్రవారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన డా.ఎన్‌టిఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ డిసిప్లినరి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 209 ఫిర్యాదులపై కమిటీ సభ్యులు విచారణ జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈహెచ్ఎస్ పథకం క్రింద ఉద్యోగులు, పెన్షనర్లు నెట్వర్క్ ఆసుపత్రులకు వచ్చినప్పుడు వైద్య సేవలు తిరస్కరించకుండా ఆసుపత్రుల వారు వారికి తగిన వైద్యం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సమగ్ర మిగతా 2 లో

వీధివిక్రయదారులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో వానలు, వరదల వల్ల నష్టపోయిన వీధివిక్రయదారులలో భాగంగా ఉన్న చిరు వ్యాపారస్తులు, అలాగే చేతి వృత్తిదారులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్థిక సాయం చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. వరదలతో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లపూడి మేజర్ పంచాయతీ జక్కంపూడి గ్రామం వైఎస్సార్ కాలనీ సెప్టెంబర్ నెల ఒకటవ తేది నుండి 10 వరకు ఎడతెరిపి లేని వానలు, బుడిమేరు కట్టతెగి భారీ ఎత్తున వచ్చిన వరదలతో ఆ ప్రాంతం ముంపు బారిన పడిందన్నారు. వరదలతో నష్టపోయిన వారిని ఎన్యూమరేషన్ చేస్తూ ఆ గ్రామంలో ఉన్న ఇళ్లు, వాహనాలు, పశువులను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారని చెప్పారు. అక్కడ తీవ్రంగా నష్టపోయిన వీధివిక్రయదారులు, చిరు వ్యాపారస్తులు, చేతి వృత్తిదారులు దాదాపు వెయి మంది ఉపాధి కోల్పోయిన అంశాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోకపోవటం విచారకరం అన్నారు. ఈ నేపథ్యంలో వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీ యూసీ) సర్వే చేసి అందుబాటులో ఉన్న 400 మంది పేర్లు, ఆధార్‌కార్డు కార్డు నంబరు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సేకరించిందని తెలిపారు. ఉపాధి కోల్పోయిన వారి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అధికారుల దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ చేసి జక్కంపూడి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం ఇచ్చే ఫలాలు అందుకునేలా చూడాలన్నారు. వరదలతో సర్వం కోల్పోయిన వారిని గుర్తించేందుకు తమ పార్టీ కార్యకర్తల ఇంటింటి సర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. నష్టయిన వారికి ప్రభుత్వం నుంచి న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన పోరాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, స్థానిక వీధివిక్రయదారులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు పరిహారం అందేలా పర్యవేక్షించాలి 3లో

తీర ప్రాంత గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే 6లో

మున్సిపల్ కార్మికులకు ఒక నెల జీతం అదనంగా ఇవ్వాలి 8లో

రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని వారి ఛాంబర్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించి ప్రమాదాలు, నివారణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా రవాణా అధికారి జి.మనీషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత మూడు సంవత్సరాల్లో జరిగిన రహదారి ప్రమాదాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సంవత్సరం 569 ప్రమాదాలు జరగగా, అందులో 242 మంది చనిపోయారని, 541 మందికి గాయాలయ్యాయన్నారు. నెలకు సరాసరి 26 మంది చనిపోయారన్నారు. ఆగస్టు నెలలో 69 ప్రమాదాలు జరగగా

అందులో 32 మంది చనిపోయారని, 55 మంది గాయాలపాలయ్యారన్నారు. సెప్టెంబరు మాసంలో 53 ప్రమాదాలు సంభవించగా 23 మంది చనిపోయారని, 46 మందికి గాయాలయ్యాయన్నారు. ఈ సంవత్సరం జనవరిలో అత్యధికంగా 83 ప్రమాదాలు జరగగా, మిగతా 2 లో

రాలిన వరి.. ఆశలు ఆవిరి

విశాలాంధ్ర-రెంటచింతల: వాయుగుండం దెబ్బకు గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో చేతికి వచ్చిన వరి పంట నేలరాలింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఏర్పడిన తుఫాన్ రైతుల గుండెను అవిశిపోయేలా చేస్తోంది. ఇలాగే వర్షం కురిస్తే పంట పొలంలో ధాన్యం మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెంటచింతల మండలంలో వరి 5728 ఎకరాలు, పత్తి 4069 ఎకరాలు, మిరప 5621 ఎకరాల్లో సాగు జరుగుతోంది. ప్రస్తుతం మండలంలోని రెంటాల, మంచికల్లు, పాల్వాయి, రెంటచింతల గ్రామాల పరిధిలో వరి పంట పొలాలు వర్షం ధాటికి నేలకొరగడంతో అన్నదాతల ఆశలు ఆవిరి అవుతున్నాయి. వర్షం రోజూ కురుస్తుండడంతో రైతులను భయాందోళనకు గురిచేస్తోంది. వర్షాలు కురుస్తుండడం రైతుకు నష్టాన్ని కలిగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ధాన్యంపై మొలకలు రావడం, గింజలు నల్లగా మారుతుందని గతంలో ఇదే పరిస్థితి ఉండేదని భయపడుతున్నారు. రెంటాల, మంచికల్లు, రెంటచింతల, పాల్వాయి తదితర ప్రాంతాల్లో కోత దశలో వరి ఉంది. వారం రోజుల్లో కోత కోయాలనుకున్న రైతులు తుఫాన్ ప్రభావిత వర్షాలతో బెంబేలెత్తుతున్నారు. పొలాల్లోకి మిగతా 2 లో

పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదలపై ఎస్టీయూ హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు నిధులు విడుదల చేయడం పట్ల ఎస్టీయూ హర్షం వ్యక్తం చేస్తుందని ఆ శాఖ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు చెప్పారు. శుక్రవారం ఎస్టీయూ సమావేశం పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత 4 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరం కూడా పాఠశాల నిర్వహణకు నిధులు విడుదల చేయలేదని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం 100 కోట్లు విడుదల చేయడం వల్ల కనీస అవసరాలు తీరతాయని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి బదిలీలు పదోన్నతులపై చర్యలు చేపట్టడం వలన ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని

తెలిపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్ రాజీనామా చేసిన నేపథ్యంలో కొత్త ఛైర్మెన్‌ను నియమించాలని, గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న గత పీఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలు చెల్లింపునకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. జీఓ 117 రద్దు, పాఠశాల విద్యలో యాప్‌ల మిగతా 2 లో

ప్రమాదకర గర్భిణీల విషయంలో అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రమాదకర గర్భిణీల విషయంలో అప్రమత్తత అవసరమని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలను వీలైనంత త్వరగా గుర్తించాలని సూచించారు. గుంటూరులోని కార్యాలయంలో డీఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లాలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని సూపర్ వైజర్లకు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదకర గర్భిణీలను తప్పనిసరిగా ప్రతి నెల 9వ తేదీన ఆరోగ్య కేంద్రాలలో జరిగే పీఎంఎస్ఎంఎ కార్యక్రమానికి తీసుకొచ్చి స్థానిక డాక్టర్ చేత పరీక్షలు చేయించాలన్నారు. అలాగే హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు ట్యాగ్‌లు చేయాలని, ప్రసవానికి ముందుగానే బర్త్ ప్లాన్ చేసుకోవడం, రవాణా వసతులను చూసుకోవడం, రక్తహీనతతో మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

సెప్టెంబర్ లో తక్కువగా 53 ప్రమాదాలు జరిగాయన్నారు. ప్రధానంగా పెనమలూరులో 11 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని కలెక్టర్ కు వివరించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అత్యధికంగా 129 ప్రమాదాలు జరిగాయని, సెప్టెంబర్ మాసంలో 15 ప్రమాదాలు జరిగాయన్నారు. ఆ సమయంలోనే ఎందుకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ ప్రశ్నించారు. పెనమలూరు ఎంవిఐ టీవీఎన్ సుబ్బారావు మాట్లాడుతూ ఆ సమయంలో రాకపోకలు చాలా రద్దీగా ఉంటుందని పెనమలూరు, కానూరు లో అండర్ పాస్ గాని, సిగ్నల్ సిస్టం గాని లేదని, అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అయితే చనిపోవడం జరగలేదని గాయాలు అవుతున్నాయని కలెక్టర్‌కి వివరించారు. అక్కడ ఉన్న కళాశాల వద్ద ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలు నివారించేలా చూడాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. జాతీయ రహదారి ప్రాజెక్టు, పోలీసు, రవాణా శాఖల ప్రతినిధి బృందంతో ఒక కమిటీ ఏర్పాటు చేసి వారు ఉమ్మడిగా రహదారి వెంబడి పర్యటించి డివైడర్లను ఎక్కడెక్కడ చిన్న చిన్న గండ్లు కొట్టారో గుర్తించి వాటిని మూసివేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని రహదారుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా అక్కడ ఇనుప కమ్మీలతో గ్రిల్స్ వేసి క్రింద నీరు పోయేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందు కోసం ఆ జాబితాను వచ్చే సమావేశానికి తీసుకుని రావాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఆర్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్,జాతీయ రహదారి పీడీ శ్రీధర్ రెడ్డి, డిపిటిఓ శ్రీవాణి, డీఎస్‌ఓ పార్వతి, ఆర్అండ్‌బి ఈ లోకేష్,మచిలీపట్నం ఉయ్యూరు గుడివాడ తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్ ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రావణ కుమార్, ఎంవిఐ లు టివిఎన్ సుబ్బారావు, సిద్ధిఖ్ పాల్గొన్నారు.

నిధులు విడుదలపై ఎస్టీయూ హర్షం

భారం తగ్గించి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయ మన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రాతినిధ్యం మేరకు పాఠశాల విద్యా సంచాలకులు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్లాన జయప్రకాష్, పట్టణ నాయకులు ఇనకోల్లు అంకమ్మారావు. పి.సాగర్ బాబు. కె.ఏడుకొండలు. ఎం.చిన వెంకటస్వామి. సొమ్లు నాయక్. అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సేవల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

వైద్యశాల గుంటూరుపై వచ్చిన ఫిర్యాదుల మీద సమగ్ర విచారణ జరిపి త్వరి తగతిన రోగులు చికిత్స సమయంలో ఖర్చు పెట్టిన డబ్బులను తిరిగి రోగులకు వారం రోజుల లోపు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డియం అండ్ హెచ్‌ఓ డా.విజయలక్ష్మీ, జాయింట్ డైరెక్టర్ అడ్మిన్ డా.సుధారాణి, డిసిహెచ్ఎస్ డా.ఎం.మజీద బి, రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ పి.రామచంద్ర రాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా.సిహెచ్. విజయ ప్రకాశ్, జిల్లా మేనేజర్ సిహెచ్.రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

బాధపడే గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో అవసరాన్ని బట్టి రక్తదానం చేసే బంధువులను సిద్ధపరచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కనీసం ఒక్కసారైనా సంజీవని యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిఫా స్కాన్‌ను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ అభ ఐడిలో నమోదు కావాలని, వర్షాకాలం నేపధ్యంలో దోమల నివారణ చర్యల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎన్.శ్రావణ్‌బాబు, డాక్టర్ సిహెచ్.రత్న మన్‌మోహన్, డాక్టర్ అన్నపూర్ణ, ఎస్‌ఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రాలిన వరి.. ఆశలు ఆవిరి

నీరు చేరడం, కుప్పలు కిందకు నీరు చేరడం చూసి భయపడుతున్న రైతులు ప్రస్తుతం తుఫాన్ నేపథ్యంలో ఉన్న పంటను కాపాడుకోవడానికి వ్యయ ప్రయాసలు పడుతున్నారు. వర్షాలు ధాటికి పత్తి పంటకు తెగుళ్లు, మిరప పంట ఉరకెత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని రెంటచింతలలో వరి దాదాపు 800 ఎకరాల్లో, పాల్వాయిలో 1587 ఎకరాలు, రెంటాల 1276 ఎకరాల్లో, మంచికల్లులో 1218 ఎకరాల్లో, అలాగే పత్తి రెంటచింతలలో 717 ఎకరాల్లో, రెంటాల 282 ఎకరాలు, తుమ్మకోట 830 ఎకరాలు, మిట్టగుడిపాడు 684 ఎకరాలు, మల్లవరం 653 ఎకరాల్లో, జెట్టిపాలెం 409 ఎకరాల్లో విస్తీర్ణంలో సాగు చేశారు.

50 శాతం పరిమితి మించుతుంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సుప్రీం ఎలా సమర్థిస్తుంది: కేసన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గతంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదన్న సుప్రీం కోర్టు, అగ్రకుల పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరిట 10 శాతం ఇస్తూ, పరిమితి మించిపోయేలా కేంద్రం చట్టం చేస్తే, 3:2 నిష్పత్తి మెజారిటీతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టబద్ధతను, సుప్రీం ఎలా సమర్థిస్తుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక చుట్టుగుంట వద్ద గల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకరణలు 15(4),16(4) ప్రకారం సాంఘికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వబడ్డాయని, ఈనాడు రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి విరుద్ధంగా, ఆర్థిక ప్రాతిపదికన అధిపత్య

కుల పేదలకు ఈడబ్ల్యూఎస్ పేరిట రిజర్వేషన్లు ఇవ్వడం, సామాజిక న్యాయ సూత్రాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. అసలు ఆధిపత్య కుల పెత్తందారీ వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన పేదలు 10 శాతం కూడా ఉండరని, పైగా వారె వరు ఎప్పుడు అడగకుండానే, ఎట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టకుండానే, కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యుత్సాహంతో 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు ఇవ్వడం అణగారిన రిజర్వేషన్ వర్గాలకు అన్యాయం చేయడానికే నని వారు మండిపడ్డారు. ఇలా అన్యాయానికి పాల్పడడం వెనుక భవిష్యత్తులో అసలు రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రలో భాగమేనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా అగ్రకుల పేదల ఆర్థికాభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వాలు తమ బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి, ఆర్థిక పథకాల ద్వారా వారిని పైకి తీసుకురావచ్చు అన్నారు. రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లను ప్రభుత్వాలు, స్కీముల స్థాయికి దిగజార్చడం శోచనీయమన్నారు. అందుకే గతంలో కేశవానంద భారతి కేసును 13 మంది జడ్జీలతో విచారించినట్లే, మా అభ్యర్థనను సుమోటోగా స్వీకరించి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కూడా తొమ్మిది మంది జడ్జీలకు మించిన విస్తృత ధర్మాసనం ద్వారా విచారించి అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు.

బ్రిడ్జి విస్తరణకు రూ.98కోట్లు మంజూరుపై హర్షం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దశాబ్దాలుగా గుంటూరు నగర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న శంకర విలాస్ బ్రిడ్జి విస్తరణ పనుల నిమిత్తం భారత ప్రధాని నరేంద్రమోడీ, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి రూ.98 కోట్లు నిధులు మంజూరు చేయటం హర్షణీయమని బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్‌లో 4వ మండల అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పెద్దింటి

శ్రీకృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, నితిన్ గడ్కరిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర వహించడం గుంటూరు పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర రాజధానికి..విశాఖ రైల్వే జోన్‌కు..పోలవరం ప్రాజెక్టుకు..ఇతర ముఖ్యమైన అన్ని ప్రాజెక్టులకు కేంద్రం తమ వంతు సహకారాన్ని సంపూర్ణంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకట సుబ్బారావు, చెరుకూరి తిరుపతిరావు, కుమార్ గౌడ్, కొక్కెర శ్రీనివాస్, దారా అంబేద్కర్, దర్శనం శ్రీనివాస్, ఆవుల వెంకటేశ్వరరావు, తాడువాయి రామకృష్ణ, ప్రతాప ప్రసాద్, ఆవుల వెంకటేశ్వరరావు, పెసల వెంకటేశ్వరరావు, స్టాలిన్, జితేంద్ర గుప్తా, పార్థసారథి, చంద్రశేఖర్, సురేష్ చౌదరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జనరల్ బాడీ సమావేశ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-తుళ్లూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడికొండ నియోజకవర్గం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు దుగ్గిరాల పసుపు అసోసియేషన్ హాలు నందు జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశము సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నాడు తుళ్లూరులో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, వ్యవసాయ కార్మిక సంఘం తాడికొండ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, కార్యదర్శి కంభంపాటి దేవుని దయ మరియు మరీ సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమజంట ఆత్మహత్య

విశాలాంధ్ర-పెదకాకాని: గ్రామంలో గల దానబోయిన సాంబశివరావు చిన్న కుమారుడు దానబోయిన మహేష్ వయసు 22 సంవత్సరాలు, కృష్ణాజిల్లా నందిగామ మండలం పరిధిలోని రుద్రవరం గ్రామానికి చెందిన నందూరు వెంకయ్య కుమార్తె నందూరు శైలు(20) హైదరాబాదు నగరంలో ప్రముఖ సెల్ ఫోన్ కంపెనీలో ఇద్దరు ఉద్యోగం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు పరిచయం ప్రేమగా మారింది, వీరి ఇరువురి కుటుంబాలు వీరి పెళ్లికి నిరాకరించారు. గత పది రోజులు క్రితం అమ్మాయి తల్లి నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, అబ్బాయి తండ్రి దానబోయిన సాంబశివరావుని నందిగాం పోలీస్ స్టేషన్ వారు విచారించారు. కథనం అనంతరం శుక్రవారం తెల్లవారుజామున పెదకాకాని రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే పట్టాల మీద ఈ ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడ్డారు.

అర్చక సేవా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా శేషాచార్యులు

విశాలాంధ్ర-మాచర్ల : అర్చక సేవా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులుగా చెంగోలు శేషాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్ తెలిపారు. స్థానిక కోదండ రామాలయంలో శుక్రవారం నియామక పత్రాన్ని శేషాచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శేషాచార్యులు మాట్లాడుతూ అర్చకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామానికి కృషి చేసిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యులు, ఆమంచి రవికుమార్, పూర్వ అధ్యక్షులు చిట్యాల మల్లికార్జున శర్మ, వడ్డమాను రమణాచార్యులు, శ్రీనివాసమూర్తి, రవీంద్ర పాల్గొన్నారు. అనంతరం ఎన్నికైన జిల్లా కమిటీని అభినందించారు.

వాహనం ఢీకొని ఇరువురు దుర్మరణం

విశాలాంధ్ర-తాడికొండ: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇరువురి వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక సీఐ వాసు తెలిపిన వివరాల ప్రకారం.. తుళ్లూరు గ్రామానికి చెందిన బత్తుల అయ్యప్ప స్వామి (40), కంతేటి ఏసు (55) నెమలి కల్లులో ఓ శుభకార్యానికి శుక్రవారం హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో బైక్‌పై తాడికొండ అడ్డరోడ్డు సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఇరువురు తుళ్లూరు గ్రామ పంచాయతీలో వర్కర్లుగా పనిచేస్తున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

కామ్రేడ్ తోట గోపయ్య వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి: పట్టణంలోని నాలుగవ వార్డు శాఖలోని సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ తోట గోపయ్య అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య కొనియాడారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని నాలుగో వార్డులో భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజానాట్యమండలి, నాయకుడు కామ్రేడ్ తోట గోపయ్య 13వ వర్ధంతిని ద్వారకా నగర్ నాలుగో వార్డులో కామ్రేడ్ తోట గోపయ్య చౌక్ వద్ద సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని చిన్ని తిరుపతయ్య ఆవిష్కరించారు. ఆయన చిత్రపటానికి ప్రజానాట్యమండలి నాయకులు సందుపట్ల భూపతి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పూల



మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు నాలుగో వార్డు శాఖ కార్యదర్శి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య, కంచర్ల కాశయ్యలు మాట్లాడుతూ నాలుగో వార్డు అభివృద్ధిలో తోట గోపయ్య చేసిన కృషి ఎనలేనిదని వారు కొనియాడారు. శాఖలో సమస్య ఏదైనా వస్తే ముందుండి పరిష్కరించేంతవరకు నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి గోపయ్య అని అన్నారు. తోట గోపయ్య ప్రజానాట్యమండలి తనదైన శైలిలో గొప్ప కళాకారుడుగా, ఒక మంచి కళాకారుడిగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. కామ్రేడ్ తోట గోపయ్య, చిన్ని పిచ్చయ్యతో కలిసి శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఇద్దరు కలిసి నిరంతరం పోరాటం చేస్తూ సమస్యలు పరిష్కరించడంలో ముందుం దేవారిని, అలాంటి గొప్ప నాయకుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉయ్యాల సత్యనారాయణ, దొడ్డి ఈశ్వరరావు, బాపనపల్లి శంకర్రావు, ముక్కంటి, వెంకటేశ్వర్లు, కోడూరు శివాజీ, శ్రీనివాసరావు, నాగయ్య, చిన్ని అంజయ్య, గొట్టం సాంబశివరావు, తోట శివశంకర్, తోట సుబ్బారావు, కామ్రేడ్ తోట గోపయ్య, కొడుకులు, కోడళ్ళు, సిపిఐ నాలుగవ వార్డు శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాటిష్ షెడ్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-యద్దపాడు: మండల కేంద్రమైన యద్లపాడులో కాటిల్ షెడ్ నిర్మాణానికి శుక్రవారం శంఖుస్థాపన చేసారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ.2.30లక్షలతో నిర్మించనున్న ఈషెడ్ వ్యయంలో 10 శాతం లబ్ధిదారుని వాటా కాగా, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వము సబ్సిడీ రూపంలో లబ్ధిదారునికి అందజేస్తుందని అధికారులు తెలిపారు. గొర్రెలకు, కోళ్లకు షెడ్లును సబ్సిడీ ద్వారా నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో మురళి కోరారు. మండల అభివృద్ధి అధికారి హేమలతా దేవి, పంచాయతీ కార్యదర్శి శశికళ, మాధవి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పోపూరి వెంకయ్య, ఉప సర్పంచ్ గోనుగుంట్ల హరిబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా గుత్తావారిపాలెం గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

బాధిత రైతులకు పరిహారం అందేలా పర్యవేక్షించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో దుగ్గిరాలలో శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో మిర్చి బస్తాలు దగ్ధం అయ్యి నష్టం జరిగిన రైతులకు వీలైనంత త్వరగా ఇన్సురెన్స్ కంపెనీ నుంచి క్లైయిమ్స్ పరిహారం అందించేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి దుగ్గిరాలలో శుభం కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందజేతపై న్యూ ఇండియా ఇన్సురెన్స్ కంపెని, రెవెన్యూ, అగ్నిమాపక, వ్యవసాయ మార్కెటింగ్, బ్యాంకు అధికారులు, శుభం కోల్డ్ స్టోరేజీ యాజమాన్యంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో న్యూ ఇండియా ఇన్సురెన్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టంపై సర్వే పూర్తి చేశారని, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ తదితర శాఖలతో పాటు, కోల్డ్ స్టోరేజీ యాజమాన్యల నుంచి అవసరమైన డాక్యుమెంట్లును తీసుకొని సోమవారం నాటికి కంపెనీ ప్రధాన కార్యాలయంకు ఫైలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇన్సురెన్స్ కంపెనీ పరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల నుంచి క్లైయిమ్‌కు అవసరమైన డాక్యుమెంట్ల్ ఇన్సురెన్స్ కంపెనీలు తీసుకొని సోమవారం నాటికి ఖచ్చితంగా ఇన్సురెన్స్ ప్రధాన కార్యాలయంకు అందించాలన్నారు. క్లైయిమ్‌లకు సంబంధించి అన్ని అంశాలపై సబ్ కలెక్టర్‌కు తెలియజేస్తే చర్యలు తీసుకుంటారన్నారు. డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కాంగ్రెస్సే

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రజా సమస్యలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీయే అని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్య క్షురాలు వైఎస్ షర్మిల సీఎం ఉచిత బస్సు ఏమైంది.. అంటూ విజయవాడ నుండి మంగళగిరి వచ్చే సిటీ బస్సులో ప్రయాణించింది. షర్మిలకు స్వాగతం పలికేందుకు మంగళగిరి తెనాలి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. అయితే షర్మిల బస్సులోనే వెళ్లిపోయారు. అనంతరం జీవన్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. వీటిపై ప్రశ్నించేందుకు షర్మిల బస్సులో ప్రయాణించారన్నారు. గోలి సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: డేగల



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుంటూరు టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. శుక్రవారం టీడీపీ అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటుందని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా కూటమి ప్రభుత్వం భావించి అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. కూటమి భాగస్వామి అయిన బీజేపీ రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం అందిస్తుందని, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమం దిశగా ఏపీ అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కేంద్రం సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నారని, ఒకవైపు అమరావతి రాజధాని, మరోవైపు పోలవరం నిర్మాణం పనులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ.. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అభివృద్ధికి బాటలు వేసేలా కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ మంచి రోజులు తీసుకురావటానికి కూటమి ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ శ్రమిస్తున్నారని వెల్లడించారు.

వీధి కుక్కలను నియంత్రించరా...?

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వీధి కుక్కలతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ పట్టణంలోని వివిధ కాలనీలు, ప్రయాణ ప్రాంగణాలు, గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కలు గుంపులుగా తిష్ఠ వేస్తూ అటుగా వెళ్లే వారిపై దాడులకు పాల్పడుతున్నాయని, వీటిని నియంత్రించడానికి పురపాలక, గ్రామీణ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిం చారు. వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయని,. ఏ ప్రాంతానికి వెళ్లినా గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నా యని వెల్లడిం చారు. కొన్ని వీధుల్లో అయితే ఇళ్లలో నుంచి అడుగు తీసి బయట పెట్టాలంటే చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వణికిపోతున్నారన్నారు. . ఒంట రిగా వచ్చే వారిని, వాహనదారులు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పరుగులు పెట్టిస్తున్నాయని పేర్కొన్నారు. కుక్కలు ప్రజలపై, చిన్నారులపై దాడులకు పాల్పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఎన్నో పర్యాయాలు ప్రజలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యమన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు మరింతగా ఇబ్బందులకు గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

పంచాయతీలకు మహర్దశ : ఎంపీపీ

విశాలాంధ్ర-నూజెండ్ల: పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పంచాయతీలకు మహర్దశ వచ్చిందని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో బాగంగా గురువారం మండలంలోని గుర్రపు నాయుడు పాలెం, ముప్పరాజు వారి పాలెం, గాంధీనగర్, నూజెండ్ల గ్రామాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి ఆద్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, మిని గోకులాల పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేదరమెట్ల పవన్ కుమార్, నిడమానూరి మాధవిశ్రీను, వీర్ల వెంకటస్వామి, శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి ఈవోపీఆర్డి ప్రభాకర్ రావు, ఏపీవో ఆంజనేయరాజు, పంచాయతీరాజ్ ఏఈ అల్లాబక్ష, పంచాయతీ కార్యదర్శులు షేక్ రబ్బాని, లాలు, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి, సతీష్, తెదేపా నాయకులు గంగినేని ఆంజనేయులు, బొట్ల అంజయ్య, లగడపాటి సూరి, బేతపూడి చిరంజీవి, మేదరమెట్ల ప్రసాద్,రమేష్, గంగవరపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

విశాలాంధ్ర-యద్లపాడు: మండలంలోని కొండవీడు గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు ప్రారంభిచారు. గ్రామ సభలో 25 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. తహశీల్దార్ విజయశ్రీ, డిటి అనూరాధ, ఎండోమెన్ట్ అధికారి సీహెచ్ శివయ్య, సర్వేయర్ సురేం ద్ర, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి వీఆర్ ఓ కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని నరసింహ స్వామి దేవాలయంకు చెందిన సర్వీస్ ఈనాం భూములకు గత రీ సర్వేలో తమ హక్కులను తొలగించారన్న బాధితుల అర్జీని తిరస్కరించారు. సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని బాధితులను బుజ్జగించారు.

UNITY Small Finance Bank **యూనిటి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ కార్యాలయం: బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతాక్రజ్ (ఈస్ట్), ముంబయి-400098.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ద యాక్ట్") మరియు ద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 ("ద రూల్స్")లోని నిబంధనల ప్రకారం

దిగువ పేర్కొన్న సంతకందారైన యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్ ప్రకారం మరియు సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారం మేరకు మరియు దీనితో పాటుగా చదవదగిన రూల్ 3ప్రకారం సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు(లు)ను దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు) బకాయి చెల్లించాలని కోరుతూ పంపడం జరిగింది, సదరు డిమాండ్ నోటీసు(లు) ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరడమైనది. పోస్టల్ రిమార్కులకు అనుగుణంగా కొన్ని నోటీసు(లు) బట్వాడా కాలేదు కాబట్టి, దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)కు ప్రత్యామ్నాయ బట్వాడా మార్గమైన పత్రికల్లో ప్రచురణ ద్వారా నోటీసు చేరవేయడమైనది.

క్ర. సం.	లోన్ అకౌంట్ వివరాలు	సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు
1.	**రుణగ్రహీత(లు) పేరు:** **1)పృథ్వీ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2)మాచర్ల వెంకట పృథ్వీ కుమార్ (సహ-రుణగ్రహీత& తనఖాపెట్టినవారు) 3) అరురాధ మాచర్ల (సహ-రుణగ్రహీత), మంజూరు తేది: 28-06-2023** **లోన్ అకౌంట్ నెంబర్:** USFBVJWLOAN000005010775 **రుణ మొత్తం:** రూ.91,81,134/- ఎన్‌పిఎ తేది:02-09-2024 **డిమాండ్ నోటీసు తేది:**12-09-2024 (పంపిన తేది:14-09-2024) **డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం:** రూ.94,19,818.87/- (తేది:12-09-2024 నాటికి) వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా	ఆస్తికి సంబంధించి స్థిరాస్తికి సంబంధించి కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విద్యాధరపురం, కామకోటి నగర్, మొదటి రెవెన్యూ వార్డు, మొదటి బ్లాక్, ఎన్‌టిఎస్ నెం.22/1, పాత ఎఎస్ఎస్‌టి నెం.646డి/ఎఎఫ్, కొత్త ఎఎస్ఎస్‌టి నెం.7803, ప్రస్తుత ఎఎస్ఎస్‌టి నెం.1073004201, డోర్ నెం.1-4/7-22/బి/1 ఐటెమ్ నెం.1: తూర్పు: జాయంట్ పాసేజ్(ఐటెమ్ నెం.2)-40': దక్షిణం: అద్దెపల్లి సుదర్శన్-19'6"కు చెందిన సైట్, పడమర:నూనె భ్రమరాంబకు చెందిన -40" సైట్, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు-19'6". ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 86.8చ.గ. లేదా 72.4చ.మీ. సైట్ ఆర్సీసీ భవనంతో పాటుగా ఉన్నది. ఐటెమ్ నెం.2: తూర్పు: ఎ.జెవిఎస్‌వికె రత్నం-40'కు చెందిన సైట్, దక్షిణం: అద్దెపల్లి సుదర్శన్-5'కు చెందిన సైట్, పడమర: ఆస్తి యొక్క ఐటెమ్ నెం.01-40', ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు-5". ఈరెండు సరిహద్దుల నడుమ అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 7.4చ.గ. లేదా 6.18చ.మీ. మొత్తం విస్తీర్ణం 22.22 చ.గ. లేదా 18.586చ.మీ. సైట్ యొక్క విస్తీర్ణం ఆర్సీసీ భవనంతో పాటుగా ఉమ్మడి దారి ఐటెమ్ నెం.01 మరియు 02, మొత్తం విస్తీర్ణం 94చ.గ. లేదా 78.59చ.మీ.
2.	రుణగ్రహీత(లు) పేరు: **1) మహాలక్ష్మి జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత) 2) నల్లపనేని మాధవి (సహ-రుణగ్రహీత& తనఖాపెట్టినవారు) 3) నల్లపనేని శివ కృష్ణ (సహ-రుణగ్రహీత), మంజూరు తేది: 27-04-2023** **లోన్ అకౌంట్ నెంబర్:** USFBVJWLOAN000005009397 **రుణ మొత్తం:** రూ.30,72,085/- ఎన్‌పిఎ తేది:02-09-2024 **డిమాండ్ నోటీసు తేది:**13-09-2024 (పంపిన తేది:14-09-2024) డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం: రూ.30,76,128.00/- (తేది:12-09-2024 నాటికి) వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా	ఆస్తికి సంబంధించి స్థిరాస్తి యొక్క విస్తీర్ణం 242.0చ.గ. లేదా 203.28చ.మీ. ఆస్తి, యొక్క డోర్ నెం.1-253, అస్సెస్‌మెంట్ నెంబర్ 152, డోర్ నెం.124, సిరిపురం గ్రామం& గ్రామ పంచాయతీ, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రీ, ఆర్సీసీ గ్రౌండ్ ఫ్లోర్ చ.అ. 700 ఎసిసి 60 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ దీని యొక్క హద్దులు (తనఖాపెట్టిన డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం) తూర్పు: నేతి బొట్టు నాగేశ్వర రావు యొక్క ఆస్తి, పడమర: ఈమని వెంకటరమణమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: పంచాయత్ బజారు, దక్షిణం: నూర్ బాషా మస్తాన్ వలీ యొక్క ఆస్తి, కొలతలు: 242.0చ.గ. లేదా 203.28చ.మీ. ఆస్తి.
3.	**రుణగ్రహీత(ల) పేరు :** 1) విక్రమ్ ట్రావెల్స్ (రుణగ్రహీత) 2) విక్రమ్ నీలా (సహ-రుణగ్రహీత & తాకట్టుదారు) 3) నీలా మేరీప్రియ (సహ-రుణగ్రహీత) మంజూరు తేది : 02/06/2022 రుణ ఖాతా నెం :- USFBVJWLOAN000005003492 రుణం మొత్తం : రూ.18,43,251/- ఎన్‌పిఎ తేది : 02/09/2024 డిమాండ్ నోటీసు తేది : 13-09-2024 (14-09-2024న పంపబడినది) డిమాండ్ నోటీసు మొత్తం : రూ.16,27,789.19/- (14-09-2024 వరకు) మరియు వడ్డీ & ఇతర చార్జీలు	గుంటూరు జిల్లా వద్ద ఉన్న ఆస్తి మొత్తం మరియు భాగం, చేబ్రోలు ఉప-జిల్లా, వడ్లమూడి గ్రామపంచాయతీ, వడ్లమూడి గ్రామం, డోర్ నెం. 93, బ్లాక్ నెం.11, **ఐటెం నెం.1:-** విస్తీర్ణం : 118.81 చ.గజాలు, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు ఆర్.సి.సి. భవనంతో కూడిన సైట్ మరియు ఎ.సి.సి. పైకప్పు ఇల్లు, అస్సెస్‌మెంట్ నెం. 2205 కలిగియున్నది, డోర్ నెం. 11-146, అక్కడ ఉన్న అన్ని అమరికలు మరియు ఫిట్టింగులతోపాటు., సరిహద్దులు:- ఉత్తరం : ఉయూరు రాధాకృష్ణ ఆస్తి సరిహద్దు, దక్షిణం : కాటూరి సోమయ్య ఆస్తి సరిహద్దు, తూర్పు : గంగవరపు పెద్దగురువయ్య భూమి సరిహద్దు, పడమర: 2వ ఐటెం మరియు పేరు డేవిడ్ భూమి సరిహద్దు., **ఐటెం నెం.2:-** విస్తీర్ణం : 13 చ.గజాలు, తూర్పు వైపున ప్యాసేజ్ సైట్ నుంచి డోర్ నెం. 11-146, అన్ని అమరికలు మరియు ఫిట్టింగులతోపాటు., అక్కడి సరిహద్దులు:- తూర్పు: ఐటెం నెం.1 యొక్క ఆస్తి, దక్షిణం :కాటూరి సోమయ్య యొక్క ఆస్తి, పడమర: జిల్లా పరిషద్ రోడ్, ఉత్తరం : మన్నె డేవిడ్ రాజు యొక్క ఆస్తి, పై రెండు ఐటెంల మొత్తం విస్తీర్ణం : 132 చ.గజాలు., ఆస్తి యొక్క
4.	**రుణగ్రహీత(ల) పేరు :** 1) గొతుకుల కవిత డైరీ ఫార్మ్ (రుణగ్రహీత) 2) గొతుకుల కవిత, భర్త : గొతుకుల రాజేశ్ (సహ-రుణగ్రహీత & తాకట్టుదారు) 3) గొతుకుల రాజేశ్ (సహ-రుణగ్రహీత) మంజూరు తేది : 28-06-2023 రుణ ఖాతా నెం :- USFBVJWLOAN000005011206 రుణం మొత్తం : రూ.12,19,301/- ఎన్‌పిఎ తేది : 02/09/2024 డిమాండ్ నోటీసు తేది : 12-09-2024 (14-09-2024న పంపబడినది) డిమాండ్ నోటీసు మొత్తం : రూ.12,69,766/- (12-09-2024 వరకు) మరియు వడ్డీ & ఇతర చార్జీలు	స్థిరాస్తి యొక్క మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 290.4 చ.గజాల ఆస్తి యొక్క ఆర్‌సిసి భవనంతోపాటు, డోర్ నెం. 9-46 కలిగియున్నది, అస్సెస్‌మెంట్ నెం.1246, తిమ్మారావుగూడెం యొక్క ఆర్.ఎస్.నెం.552లో, చాటపూర్ గ్రామం & గ్రామపంచాయతీ, ఏలూరు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా, సబ్-రిజిస్ట్రీ ఆర్‌సిసి 506 చ.అడుగుల సరిహద్దు కలిగియున్నది : సరిహద్దులు (తాకట్టు దస్తం ప్రకారం) : ఉత్తరం : ఎ.మాణిక్యాలరావు ఆస్తి, దక్షిణం : ఎస్.వీరభద్రరావు యొక్క ఆస్తి, తూర్పు : పంచాయతీ రోడ్, పడమర: పంచాయతీ రోడ్.

ఒకవేళ పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజుల్లోపు తిరిగి చెల్లించకపోయినట్టయితే, దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను ఎన్‌ఫోర్స్ చేయగలరని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే, సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, సదరు సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించకూడదు, వీటిని విక్రయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరేఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించడం నిషేదం. దీనిలో ఎలాంటి అతిక్రమణకు పాల్పడినా సదరు యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా శిక్షించబడును. దిగువ పేర్కొన్న సంతకందారును కార్యాలయం యొక్క ఏదైనా పనిదినంలో నేరుగా సంప్రదించి ఒకవేళ అవసరమైనట్టయితే రుణగ్రహీత(లు) సంప్రదించి డిమాండ్ నోటీసు కాపీని పొందవచ్చును.

సం/-
(అధీకృత అధికారి)
యూనిటి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

తేది19-10-2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర

వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : బాలాజీరావుపేటలో శుక్రవారం ఆరోగ్య శాఖాధికారి, మలేరి యాధికారి సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూ ప్రజలలో ఫ్రైడే ఫ్రైడే పై అవగాహన కల్పించారు. ప్రజలందరూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి వుండాలని ముఖ్యంగా ఇంటిలోను ఇంటి బయట నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి మూల కేంద్రాలుగా మారుతాయని ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని హితవు పలికారు. ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచం ద్రమౌళి, పట్టణ సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమా కాంత్, దీపాల శ్రీనివాసరావు, పి.శ్యామల, షేక్ రషీద్, రమిజాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర-తెనాలి : రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని మున్సి పల్ అసిస్టెంట్ కమిష నర్ వి.ఎం.లక్ష్మీపతి ఆదేశం చారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పను లను పరిశీలించి పలు సూచనలు చేశారు. రోడ్లపై వ్యర్థాలు ఉండటాన్ని గమనించిన ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారుఝాము నుంచి ఉద యం లోపు వాటిని ప్రతి రోజు తొలగించాలని సూచించారు.

గీతాంజలి లీడ్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక గీతాంజలి లీడ్ స్కూల్ విద్యార్థిని ఇండి యా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ల కృష్ణవేణి తెలిపారు. 2వ తరగతి విద్యార్థిని బేబీ అన్నా జ్ఞానశిఖ ఒక నిముషంలో అతి చిన్న వయసులో అత్యధిక హెూలా స్పిన్స్ చేసిన బాలికగా బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు నమోదు సీజేశారు. 60 సెకన్లలో 170 సార్లు హెూలా రింగ్ను స్పిన్ చేసి ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారి జ్ఞానశిఖను అభినందించారు. కరస్పాండెంట్ వై.ఎల్.కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

విశాలాంధ్ర-దాచేపల్లి: నడికుడి జంక్షన్ పరిధి లోని కేసానపల్లి గేటు వద్ద రూ 70.5 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దాచేపల్లి నుంచి కారంపూడి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న ఈ గేటు వద్ద ఆర్వోబీ నిర్మా ణానికి రైల్వే శాఖ ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలి సింది. నిత్యం రద్దీకి కేంద్ర బిందువైన ఈ మార్గంలో ఉన్న ఈ గేటు మూలంగా దశాబ్దాల తరబడి ప్రయాణి కులు రోజు గంటల తరబడి ట్రాఫిక్ సమస్యను ఎదు ర్కొంటున్నారు. దీని పరిష్కారంలో భాగంగానే రైల్వే ఉన్న తాధికారులు నిధులు మంజూరు చేసినట్లు సమాచారం.

పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-దుర్గి: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె-పండుగ కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, టీడీపీ మండల కన్వీనర్ దుర్గెంపూడి జానికిరా మయ్య అన్నారు. పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కోలగొట్ల, లక్ష్మీపురం తండా, కాకిరాల, మించాలపాడు, జంగమహేశ్వరపాడులో పల్లె-పండుగ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రెయిన్స్‌కు శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ ఎస్ యల్లమంద, గర్నె రమేష్, నల్లపాటి వెంకటేశ్వర్లు, యాగంటి నరేష్, ఏవో శివప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన ఘనుడు జగన్: జీవీ

సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ఇటీవల జరిగిన ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని 151 నుంచి 11కి తెచ్చి అధికారం నుంచి తరిమేసిందే వైకాపా దోచుకో, పంచుకో, తినుకో భరించలేకనే అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. ఈ డీపీటీ మాఫియాకు అయిదేళ్ళ నాయకుడుగా ఉండి, అది చాలక రాష్ట్రాన్ని రూ.14లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు ఇప్పుడు నీతులు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. ఇసుకలో వేల కోట్లు, మద్యంలో లక్ష కోట్లు దోచుకుని ప్యాలె స్‌లు నింపుకున్న జగన్ 6నెలలు కూడా పూర్తిగాని కూటమి ప్రభుత్వంపై దిగజారుడు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే జీవీ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 125 రోజు ల్లో 125 విజయాలు గురించి మాట్లా డారన్నారు. చేసిన మంచి పనులు కూడా చెప్పుకోలేకపోతే ఎలా అని తమందరికీ మార్గనిర్దేశం చేసినట్లు తెలిపారు. అదే సమయంలో పూటకో అబద్ధం-రోజుకో కుట్ర చేస్తున్న జగన్, తెదేపా సభ్యత్వ నమోదు డ్రైవ్, పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వ వైభవం, పారిశ్రామిక సూపర్ సిక్స్ పాలసీలతో రాష్ట్ర అభివృద్ధికి బాటలు, శాండ్, లిక్కర్ పాలసీలు- వైకాపా దుష్ప్రచారం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు- ఓటర్ల నమోదు, సాగునీటి సంఘాల ఎన్నికలకు సన్నాహాలు, తదితరాంశాలపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాప్రతినిధులు అందరికీ దిశానిర్దేశం చేశారని అన్నారు. ఇకశాంతిభద్రతలపై అయితే జగన్‌కు మాట్లాడే అర్హతే లేదన్నారు. దాడులు, బూతులు అయిదేళ్ల పాటు ప్రజల్ని ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేశారో అప్పుడే మరిచిపోయారా అన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి వస్తునే అయిదు సంతకాలతో ముఖ్య మంత్రి చంద్రబాబు సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు.

రాయల్ వైన్స్ మద్యం షాపును ప్రారంభించిన జూలకంటి

విశాలాంధ్ర-మాచర్ల: నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకే అందిం చడం సీఎం చంద్ర బాబు ప్రభుత్వం లోనే సాధ్యమని ఆ పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి అన్నారు. శు క్రవారం పట్టణంలోని పార్క్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రాయల్ వైన్స్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాటి జగన్ పాలనలో ప్రజలకు నాసిరకమైన మద్యాన్ని అందించి కోట్ల రూపాయలు దండుకున్నాడన్నారు. బ్రాండెడ్ మద్యాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లోకి రానివ్వకుండా, నోరు తిరగని బ్రాండ్లను షాపుల్లో ఉంచి అదిరిపోయే రేట్లకు ప్రజ లకు అమ్మి దందా చేశాడన్నారు. ఇక నుండి రాష్ట్రమంతా తక్కువ ధరకే కోరిన మందును ప్రజల ముందు ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పంగులూరి అంజయ్య, కొమెర దుర్గారావు, కుర్రి శివారెడ్డి సూరి ఎలమంద, కంభంపాటి అనిల్ కుమార్, మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి, చిన్న వెంకటరామిరెడ్డి, చంటి, వైన్స్ నిర్వాహకులు షేక్ జానీ బాబు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి బాటలు

విశాలాంధ్ర-శావల్యా పురం : కూటమి ప్రభు త్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే పంచా యతీల అభివృద్ధికి బాటలు వేస్తూ వాటికి పూర్వ వైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని మండల టీడీపీ అధ్యక్షులు, కొత్తలూరు ఉప సర్పంచ్ గుంటూరు సాంబశివరావు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తలూరు, కారు మంచి, కనమర్లపూడి, శానంపూడి గ్రామాలలో నిర్మించ నున్న అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడుకాల్వలకు శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పేరు మీన సీతారామయ్య, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర స్వామి, ఏపిఓ కటారపు రామారావు, యూనిట్ ఇనఛార్జులు, బూత్ కన్వీనర్లు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాత్కాలిక తహశీల్దార్‌గా నగేష్

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతల తాత్కాలిక తహశీల్దార్‌గా నగేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వీరు గురజాలలో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు రెంటచింతల తహశీల్దార్‌గా పని చేసిన కరుణకుమార్ పత్తిపాడుకు బదిలీపై వెళ్లారు.

అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపికైన లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-పెదనంది పాడు : భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్క రించుకొని నదరన్ లెక్చ రర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎన్ఎల్టిఓ)సంస్థ ప్రతి సంవత్సరం ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పుర స్కారాలను ప్రదానం చేస్తుంది. 2024వ సంవత్సరానికి కాను పెదనందిపాడు అశోక ఉన్నత పాఠశాల కరస్పాం డెంట్ పి.లక్ష్మీనారాయణను ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య శుక్ర వారం తెలిపారు. లక్ష్మీనారాయణను అశోక పాఠశాల ఉపా ధ్యాయ సిబ్బంది, పెదనందిపాడు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నల్లపనేని శివప్రసాద్, కార్యదర్శి ఎన్.వి.ఎస్ నాగేశ్వర రావు, రోటి క్లబ్ సభ్యులు తదితరులు అభినందించారు.

ఎస్సీ కాలనీలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక మాదినపాడు రోడ్డులోని ఒకటో వార్డు ఎస్సీ కాలనీలో శు క్రవారం వైద్య శిబిరం నిర్వహిం చారు. దీనిలో భాగంగానే శిబిరా నికి వచ్చిన వారందరినీ పరీక్షించి తగిన మందులు అందజేశారు. జ్వరాలు, తదితర వ్యాధు లతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరిం చారు. వైద్యాధికారులు అమూల్య, టీడీపీ జిల్లా ఎస్సీ విభాగం కార్యదర్శి బండ్ల ప్రభుదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగబాబుకు అభినందన

విశాలాంధ్ర-పెదనంది పాడు : గ్రామానికి చెందిన గుమ్మడి నాగబాబు కర్నూలు ఏఆర్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతిపై రాష్ట్ర ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా శుక్రవారం మంగళగిరి డీజీపీ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. అంచలంచలుగా ఎదిగి, నిజాయితీగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎస్పీగా పదోన్నతి పొందడంపై గ్రామస్తులు, ఆయన స్నేహితులు, స్థానిక జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

వినతులు తక్షణమే పరిష్కారం

విశాలాంధ్ర-రెంటచింతల : రీసర్వే అన్నదాతలు ఇచ్చిన వినతులకు తక్షణమే పరిష్కరిస్తామని గురజాల ఆర్డీఓ మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం మిట్టగుడిపాడులో నిర్వహించిన రీసర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల నుంచి స్వీకరించిన 25 అర్జీలకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ నగేష్, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వో కాశయ్య పాల్గొన్నారు.

కేసానపల్లి కార్యదర్శికి సత్కారం

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలం లోని కేసానపల్లి పంచా యతీ కార్యదర్శిగా శు క్రవారం బాధ్యతలు తీసుకున్న స్వామి నాయక్‌ను కూటమి శ్రేణులు ఘనంగా సన్మానించారు. వారిలో టీడీపీ నాయకులు నెల్లూరి రామకోటయ్య, షేక్ జానయ్య, కోట సాయన్న, జనసేన శ్రేణులు తోట నాగేశ్వరరావు, కోట మధు, నారదాసు రవితో పాటు పలువురు పాల్గొన్నారు.

డిపో అభివృద్ధికి సలహాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణ పరిసర ప్రాంత ప్రయాణీకులు పొన్నూ రు డిపోలో రేపు డయల్ యువర్ డిఎం కార్య క్రమం ఏర్పాటు చేస్తు న్నట్లు మేనేజర్ అజిత కుమారి శుక్రవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఆర్టీసీ డిపో అభివృద్ధికి సంబంధిం చిన విషయాలపై అమూల్య మైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9959225267 ఫోన్ నెంబర్ ద్వారా తెలియజేయాలని కోరారు.

ఉపాధి పనులు గుర్తించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన అభివృద్ధికి ఉపాధి పనులు మరిన్ని గుర్తించాలని డ్వామా పీడీ సిద్ద లింగమూర్తి ఆదేశించారు. శుక్రవారం ఆయన దాచేపల్లి వచ్చారు. ఉపాధి హామీ పథకం కార్యాల యాన్ని సందర్శించారు. సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతగానో ఉపయో గపడుతుందని తెలిపారు. దీనిలో భాగంగానే పల్లె పండగలో నిర్మించనున్న సిమెంటు రోడ్లు, గోకులాలకు ఉపాధి హామీ పథకం నిధులేన న్నారు. అనంతరం గ్రామాల వారీగా పథకం అమలు గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఏపీఓ మల్లికార్జునరావు, టెక్నికల్ అసిస్టెంట్ షేక్ మీరావలీతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పండగ సంబరాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలం లోని కాట్రపాడు, భట్రుపాలెం, పెదగార్ల పాడు పంచాయతీల్లో పల్లె పండగ సంబ రాలు నిర్వహించారు. రూ.45 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా రూ.6.90 లక్షలతో మూడు చోట్ల మూడు గోకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ మల్లికార్జునరావు, పంచా యతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాస నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ షేక్ మీరావలీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉప తహశీల్దార్‌గా కరీముల్లా

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఉప తహశీల్దారుగా షేక్ కరి ముల్లా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండ ల ఉప తహశీల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై పెదనందిపాడు వచ్చారు. కరిముల్లాకు తహసిల్దార్ పి.శంకర్‌బాబు అభినందనలు తెలుపగా ఆర్ఐ సాహితి, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

కార్బన్ వాయువులు లేని సోలార్ ఎనర్జీ విద్యుత్ ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విద్యుత్తును పెంచుకోవలసిన అవసరం ఉందని అయితే అది కార్బన్ వాయువులు లేకుండా సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు ద్వారా సాధించుకోవాలసిన అవసరం ఎంతైన ఉందని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (పీసీఈఈ) పి.డి మిశ్రా సూచించారు. రైల్వే డివిజనల్ ఆసుపత్రి లో నూతనంగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌పై 60 కేడబ్ల్యూపి ఆన్-గ్రిడ్ సోలార్ ప్లాంట్‌ను డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు స్థానంలో సౌరశక్తిని వినియోగం చటం వలన డబ్బు ఆదాతో పాటు పర్యావరణానికి ఎటువంటి ఇబ్బ ంది కలగద న్నారు. దానిలో భాగంగానే ఎస్సీ రైల్వేలో సోలార్ ప్రాజెక్టులను నెలకొల్పుతున్నామన్నారు. డిఆర్ఎం మాట్లాడుతూ డివిజనల్ రైల్వే హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌పై 60 కేడబ్ల్యూపి ఆన్-గ్రిడ్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఒక ప్రధాన మైలురాయి అన్నారు. ఈ సోలార్ ప్లాంట్, 120 అధునాతన మోనో-స్ఫటికాకార పెర్క్ ప్యానెల్‌లను కలిగి ఉంది, ఏడాదికి 98,550 యూనిట్ల శక్తిని ఉత్పత్తి చేయడానికి రూపొందించబడింది. ఉత్పత్తి చేయబడిన శక్తి ఆసుపత్రి వార్డులలో అవసరమైన చోట అంతరాయం లేని సరఫరా చేయడంతో పాటు పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు.రూ. 48.27 లక్షలు పెట్టుబడితో సంవత్సరానికి రూ.7.54 లక్షల అదా అవుతుందన్నారు. ఇప్పటికే విజయవాడ కోచింగ్ యార్డ్‌లోని 11కేవి/750 విహెచ్‌టి సబ్‌స్టేషన్ ఇప్పుడు నిర్వహణ సమయంలో హెల్‌హెచ్‌బి ఈఓజి కోచ్‌ల విద్యుత్ అవసరాలను తీరుస్తుందన్నారు.750 వి పవర్ 5 పిట్ లైన్లకు విస్తరించామన్నారు. డీజిల్ జనరేటర్లను ఆన్ చేయవలసిన అవసరాన్ని లేకుండా పోయ్యిందన్నారు. 23.87 మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుంద న్నారు. ఏడిఆర్ ఎంలు పిఇ ఎడ్విన్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), కె.శ్రీనివాస్ రావు (ఆపరేషన్స్) చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం.సౌరి బాల, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మద్యం షాపులు ఎత్తివేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ డివిజన్ పరిధిలో పలుచోట్ల జనవాసాల మధ్య మద్యం షాపులను ప్రభుత్వం ఏర్పాటు చేయించడం సమంజసం కాదని సీపీఐ నందిగామ డివిజన్ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు పేర్కొ న్నారు. ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో మద్యం షాపులు పెట్టడం వల్ల ఆ ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మహిళలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. వెంటనే జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన, చేస్తున్న మద్యం షాపులను ఆయా ప్రాంతాల్లో చివరకు మార్చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి చేయకుండా అడ్డగోలుగా మద్యం షాపులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని ప్రజలు తిరుగుబాటు చేయకముందే మద్యం షాపులను సాలు నివసించే ప్రదేశాల నుండి మార్చాలని డిమాండ్ చేశారు.

గ్రీనరీకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-గన్నవరం: అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల వద్ద గ్రీనరీ బ్యూటిఫికేషన్‌కు శుక్రవారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. రామర్వపడు నుండి ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల వరకు గ్రీనరీ, బ్యూటిషన్ పనులు త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. కూటమి నాయకులు తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కూచిపూడిలోని రవి ప్రకాష్, సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు శుక్రవారంతెలిపారు. ఉద యం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ శిబిరాన్ని ఉయ్యూరు సమత శంకర నేత్ర చికిత్సా లయం వైద్య నిపుణురాలు డాక్టర్ తేజస్విని, సాంకేతిక నిపుణుల బృందం పాల్గొని పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో ఫ్యాకో ఆపరేషన్లు ఉయ్యూరు కాటూరు రోడ్‌లోని సమత శంకర నేత్ర చికిత్సాలయంలో నిర్వహిస్తారని వివరిం చారు. మరిన్ని పూర్తి వివరములకు 8351919456 నెంబర్ ద్వారా తెలుసుకో వచ్చునని ఆయన పేర్కొన్నారు.

ఇసుక కొరత తీర్చాలని ఆర్డీవోకు సీపీఐ వినతి

- ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల ఇబ్బందులు
- గృహాలు పూర్తవ్వక ప్రజల ఇక్కట్లు

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ పట్టణ కమిటీ, ఏఐటీయూసీ ఆధ్వర్య ంలో శుక్రవారం ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. తిరువూరు మండలం, పట్టణంలో ఇసుక కొరతతో ప్రజలు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారుగా వేల మంది భవన నిర్మాణ కార్మికులకు సరైన ఉపాధి దొరకడంలేదు. 18 రకాల అనుబంధ రంగాలకు చెందిన కార్మికులకు కూడా పనులు తగ్గాయి. వారి కుటుంబం గడవడం కష్టతరంగా మారిందని ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వరరావు అన్నారు. ఇసుక ధరలు విపరీత ంగా పెరగడంతో పని దొరకక రోజు పని కోసం కొమ్మాది లేబర్ అడ్డ వచ్చే కార్మికులు నిరుత్సాహంతో ఇళ్లకు తిరిగి వెళ్తున్నారు. గత కొన్ని నెలలు నుంచి భవన నిర్మాణ కార్మికులకు పనులు ఉండడంలేదు. దీంతో సామాన్యులు ఇల్లు కట్టుకోవడం, నిలిపివేశారని, దీంతో పని లేక నాన ఇబ్బందులు పడుతున్నామని భవన నిర్మాణ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా అన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందో ఎప్పుడు పూర్తవుతు ందో తెలియక గృహ నిర్మాణ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె మీరా కార్పెంటర్ అన్నారు. ఇసుక టన్ను రూ.1200 పడుతుందని, ఆన్‌లైన్ చేయటం కోసం ఆన్‌లైన్ కంప్యూటర్ వద్ద పడిగాపులు పడుతున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయటంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ప్రభుత్వం సామాన్యుడి మీద నిత్యవసర సరుకుల భారాన్ని తగ్గించాలని కోరుతూ తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి కే.మాధురికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయ కులు ఎస్‌కే. సుభాని, ఏఐటీ యూసీ నాయకులు, పాలకుర్తి సునీల్, ఎస్‌కే యాకుబ్, ఎస్‌కే మస్తాన్, బత్తుల వెంకటేష్, మల్లెల నరసింహ పాల్గొన్నారు.

పోషకాహారాన్ని తీసుకోవాలి

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి

విశాలాంధ్ర - బంటుమిల్లి : పోషకపదార్థాలు కలిగిన ఆహారాన్ని భుజించి ఆరోగ్యవంతంగా ఉండాలని బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు. మునగాకు ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బంటుమిల్లి గ్రామం లోని పీహెచ్‌డబ్ల్యూ అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భవ తులు బాలింతలకు మునగాకు వల్ల కలుగు ప్రయోజనాల గురించి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం. సముద్రవేణి అవగాహన కల్పించారు. మునగాకులో ఐరన్, కాల్షియం ఎక్కువ శాతం ఉంటాయని దీనిని మనం ఆహారంలో తీసు కోవడం వల్ల శరీరం మృదువుగా ఉంటుందని, జుట్టు రాలడాన్ని నివారిస్తుందన్నారు. ఐరన్ ఎక్కువ శాతం శరీరానికి అందుతుందన్నారు. గర్భవతులు, బాలింతలే కాకుండ ప్రతి ఒక్కరు మునగాకును ఆహారంలో తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరమన్నారు. పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించుకుందామని వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్త ఆర్ వెంకటరమణ, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆటోలో వదిలేసిన సర్టిఫికెట్లను బాధితురాలికి అందజేసిన సీఐ

విశాలాంధ్ర-నందిగామ: ఆటోలో ప్రయాణిస్తూ పలు సర్టిఫికెట్లను మర్చిపోయి వెళ్లిన మహిళకు సమాచారం అందజేసి శుక్రవారం నందిగామ పోలీస్ స్టేషన్లో సీఐ వైవి లక్ష్మి నాయుడు అందజేశారు. సీఐ తెలిపిన సమాచారం మేరకు కంచికచర్ల గ్రామానికి చెందిన శీలం సంధ్య రాణి ఆటోలోనందిగామ వచ్చింది. సంధ్య రాణికి సంబంధించిన పలు సర్టిఫికెట్లు ఆటోలో మర్చిపోయి వెళ్ళిపోయింది. సర్టిఫికెట్లు మర్చిపోవడంతో ఆటో డ్రైవర్ శెట్టిపోగు మురలి నందిగామ పోలీసు స్టేషన్లో తెలిపారు. సంధ్యారాణిని పిలిపించి సీఐ లక్ష్మీ నాయుడు అందజేశారు. తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ మురళిని సీఐ లక్ష్మీ నాయుడు అభినందించారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ

విశాలాంధ్ర-చల్లపల్లి : త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్ట భద్రులు ఓటు నమోదు చేసుకోవాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్య క్షుడు మోర్ల శివ పేర్కొన్నారు. చల్లపల్లిలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులకు ఫారం 18 ను అందజేశారు. నవంబర్ 6 తొ నమోదు గడువు ముగియనుండటంతో త్వరితగతిన నమోదు చేసుకోవాలని సూచించారు. కో ఆప్షన్ సభ్యులు నబీ ఘోరీ, పార్టీ తెలుగు యువత సభ్యులు ఆరేపల్లి అశోక్, మేడికొండ రవి బాబు, మావులూరి రామకృష్ణ పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ఇద్దరిని విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 145 కిలోల గంజాయితో పాటు ఓ నాటు తుపాకీ స్వాధీనం చేసుకు న్నారు. సేకరించిన వివరాల ప్రకారం గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు విజయవాడ రామరప్పాడు జాతీయ రహదారిలో తనిఖీలు చేపట్టారు. పోలీసులకు వచ్చిన సమాచారంతో విశాఖ నుంచి చెన్నయ్‌కి కారులో తరలిస్తున్న 145 కిలోల గంజాయిని, ఓ నాటు తుపాకీని స్వాధీనం చేసుకు న్నారు. తమిళనాడు రాష్ట్రం చెన్నయ్ పద్మనాభనగర్‌కు చెందిన రమేష్ వినీష్ కుమార్(38), తమిళనాడు రాణిపర్తి జిల్లాకు మలకపురానికి చెందిన కుమరన్ మారి మూర్తి(39)ని రామవరప్పాడు రింగ్ వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. వారిని విచారణ నిమిత్తం పటమట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

20,21 తేదీలు ఎఐజిసివి సదస్సులు, సినీ సంగీత విభావరులు

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్: ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20, 21వ తేదీలలో 13వ రాష్ట్ర మహాసభలు కౌతా పూర్ణానందం కళావేదికపై జరుగుతాయని కోట వెంకటేశ్వరరెడ్డి, చింతకాయల చిట్టిబాబు, బోడి ఆంజనేయరాజు లు సంయుక్తంగా తెలిపారు. రెండు రోజులు జరిగేటువంటి కార్యక్రమాలలో మధ్యాహ్నం 1గంట నుంచి రాత్రి 10:00 వరకు ఘంటసాల విగ్రహ సాధన కమిటీ సమావేశం, సదస్సు, సభలు, అభిప్రాయాల సేకరణ, సినీ సంగీత విభావరులు జరుగుతాయని తెలిపారు. ఘంటసాల అభిమానులు, కళా సంస్థల అధినేతలు, గాయనీ గాయకులు, వాయిద్య కళాకారులు విచ్చేయాలని తెలిపారు. ప్రముఖ గాయని గాయకులచే సినీ సంగీత విభావరులు జరుగుతాయని తెలిపారు.

పీహెచ్‌సీని సందర్శించిన ఏపీ హెచ్ ఎస్‌పీఐవీపీ బృందం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యల మర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఏపీ హెచ్ఎస్‌పీ ఐవీపీ ఆడిట్ బృంద సభ్యురాలు జయద్ర ఆధ్వర్యంలో రోగులకు అందుతున్న సేవలను శుక్రవారం పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. జిల్లా ఎన్‌సీడీ కార్యక్రమాధికారి డాక్టర్ హిమబిందు, డాక్టర్ కే శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సేవల శిబిరానికి ముస్తాబవుతున్న కళ్యాణ మండపం

విశాలాంధ్ర- కూచిపూడి: మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో ఈ నెల 19న నిర్వహించనున్న న్యాయ సేవల శిబిరం విజయవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులు కృషి చేస్తు న్నారు. దీనిలో భాగంగానే పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైప్రజలకు అవగాహన కలగడానికి సమగ్ర శిక్ష అభియాన్, విద్యాశాఖ, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఐసీడీఎస్, ఇండియన్ బ్యాంక్, న్యాయశాఖ, వెలుగు (డ్వాక్రా మహిళలు) తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, హెల్త్, ఐసీడీఎస్, న్యాయ శాఖ, ఫైర్‌దితర శాఖలు సమన్వయంతో కృషి సల్పుతున్నాయి.

6 రోజుల్లో వంద బజాజ్ సీఎన్ జీ వాహనాల అమ్మకం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: బజాజ్ కంపెనీ నూతనం గా విడుదల చేసిన ప్రపంచపు మొట్టమొదటి సీఎన్జీ ఫ్రీడమ్ వాహనాన్ని వరుణ్ మోటార్స్ విజయ వాడ డీలర్షిప్ లో విడుదల అయిన 6రోజులలోనే 100 వాహనాల రికార్డు అమ్మకాలు జరిగాయి. ఈ సందర్భంగా భవానీపురం బజాజ్ షోరూం లో 100 వ వాహనాన్ని కొత్తపేటకు చెందిన కె.నవీన్ కుమార్ కొనుగోలు చేసి, కేక్ కటింగ్ చేయించి సెలెబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ పద్మజ, డీజీ ఎమ్ వేమా శ్రీనివాస్, ఏ జీ ఎమ్ వెంకటేల్, మేనేజర్లు అమీర్, శ్రీహరి, సీఎన్జీ బంక్ ప్రతినిధులు, వరుణ్ మోటార్స్ సిబ్బంది మరియు కస్టమర్స్ పాల్గొన్నారు.

తీర ప్రాంత గ్రామాల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - కృత్తివెన్ను : పేద ప్రాంతంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన పాండ్రాక, గ్రామ పంచా యతీలో 20 లక్షల రూపాయలతో నిర్మించు నున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంతేరు గ్రామపంచాయతీలో 17 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో మండల టీడీపీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, కూనసాని చిన్నా, యాదిరెడ్డి కొండ, డిప్యూటీ తాహసిల్దార్ శశి కుమార్, పులి భాస్కరరావు, పడవల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మానసిక ఆరోగ్య సంభాషణలకు సంబంధి ంచిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవా లను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సన్‌ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి, ప్రవర్తనల ల్యాండ్‌స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తించడంలో ఇది ప్రగతిశీలతను ప్రతిబింబిస్తుంది.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని ఉప విద్యుత్ కేంద్రాలలో ఎస్ఎస్ మెయింటినెన్స్, విద్యుత్ లైన్లు మరమ్మతులు జరుగుతున్న కారణంగా ఉదయం 7గంటలు నుండి 10గంటలు వరకు మండలం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు గమనించాలని ఇ.ఇ.జి.బి.శ్రీనివాస్ తెలిపారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

చల్లపల్లి శాఖ, సెల్ నెం. 88866 44171

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా బ్రాంచి నందు బంగారు నగలు తాకట్టుపెట్టి అప్పు తీసుకున్న ఈ క్రింది ఋణగ్రహీతలు **తేది 23-10-2024 బుధవారం మధ్యాహ్నం 2 గం.ల లోపున** అసలు, వడ్డీ మరియు బ్యాంకు ఖర్చులు మొత్తం చెల్లించి విడిపించుకొనవలెను. లేనియెడల **అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు** బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ క్రింది ఋణ గ్రహీతలకు నోటీసులు పంపడం జరిగినది. ఏ కారణముచేతనైనా నోటీసులు అందనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించి తమ నగలు విడిపించుకొనవలెను. వేలం వేయుటకుగాని, రద్దుచేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. ఈ వేలములో పాల్గొనదలచినవారు **రూ. 10,000/-** ధరావతు చెల్లించి బ్యాంకు నియమనిబంధనలకు కట్టుబడి వేలంలో పాల్గొనవలెను.

వ. నెం.	లోన్ అకౌంట్ నెంబర్	పేరు/చిరునామా	మొత్తం బంగారం గ్రా॥లో	తీసుకున్న అమౌంట్
1)	50053995547	పెనుమాక శ్రీనివాసరావు S/o. గోపాలకృష్ణ 304 బాలాజి రెసిడెన్సీ చల్లపల్లి	38.00	1,36,000/-
2)	50053996186		32.00	1,14,000/-

సం/- బ్రాంచి మేనేజర్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA LEYLAND FINANCE

కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

తేదీ: 18-10-2024

టు,

1.శ్రీ విశాల్ సేథియా తండ్రి మోహన్ లాల్జీ సేథియా (రుణగ్రహీత) 2.శ్రీమతి వనితా సేథియా (సహ-రుణగ్రహీత) ఆర్/ఓ. డోర్ నెం:- 11-12-3, మేకల వారి వీధి,
కొత్తపేట, వన్ టౌన్, విజయవాడ, కృష్ణా, ఏపి-520001.

విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం
రిఫరెన్స్: రుణ ఖాతా నం. AP/VWD/VJDA/A000000449
డియర్ మేడమ్(లు)/ సర్(లు),

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ఫ్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనేది) అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:-

1.సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి

మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) కింద **04-04-2024** నాటి స్వాధీనత నోటీసును మరియు **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) ద్వారా తేదీ: 06-04-2024న రోజువారీ వార్తాపత్రికలు అంటే 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి'లో** ప్రచురించిన మరియు (మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసు ను దయచేసి చదువగలరు. **01-10-2024** న కోర్టు నియమించిన రిసీవర్ ద్వారా ఆస్తి భౌతికంగా స్వాధీనం తీసుకోబడింది.

2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది * నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.15,35,000/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై ఐదు వేలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు. సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 02-11-2024 మరియు వేలం తేదీ: **04-11-2024.** వేలం నోటీసు తేదీ: **19-10-2024**న రెండు రోజువారీ వార్తాపత్రికలలో అంటే వరుసగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' మరియు 'విశాలాంధ్ర'లో ప్రచురించబడుతోంది.

3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం 16-10-2024 నాటికి రూ.46,10,150/- (నలభై ఆరు లక్షల పదివేల నూట యాభై రూపాయలు మాత్రమే)లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన 15 రోజులలోపు చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది.

ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :

షెడ్యూలు ఏ: కృష్ణా జిల్లా, నున్న ఉప జిల్లా., విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ప్రాంతం, నున్న గ్రామం, ఆర్.ఎస్. నెం.431/11, సమీప డోర్ నెం. 1-11, డోర్ నెం.2-150/304, "అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌తో 1608 చదరపు గజాల స్థలం.

సరిహద్దులు :- తూర్పు : గుంటక మోహన రెడ్డి ఆస్తి, దక్షిణం : బొంతు శ్రీనివాస రెడ్డి ఆస్తి, పడమర : పంచాయతీ బజార్, ఉత్తరం : కొంత విస్తీర్ణం ఉమ్మడి మార్గం మరియు కొంత విస్తీర్ణం బొంతు సుబ్బారెడ్డికి చెందినది. ఈ సరిహద్దుల పరిధిలో "అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌తో పాటు 1608 చదరపు గజాల స్థలం.

షెడ్యూల్ -బి : "అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లోని మూడవ అంతస్తులో అన్ని అనుభవ హక్కులు, ఉపకరణాలతో ఉమ్మడి ప్రదేశం మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ద్విచక్ర వాహన పార్కింగ్ సహా 150 చదరపు అడుగుల కారు పార్కింగ్‌తో పాటు 1250 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో ఉన్న నం.304 ఆధారంగా ఉన్న ఒక ఫ్లాట్‌తో పాటు 1608 చదరపు గజాల మొత్తం విస్తీర్ణం నుండి 55.0 చదరపు గజాలు లేదా 45.98 చదరపు మీటర్ల కొలత గల అవిభాజ్య మరియు అనిర్దిష్ట భూమి వాటా. **సరిహద్దులు:** తూర్పు: స్టెయిర్ కేస్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్.

మీ విశ్వాసపాత్రుడు,
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(అధీకృత అధికారి)

అగ్నిప్రమాదంలో రూ. 3 లక్షల ఆస్తి నష్టం

- గేదెల చావిడి దగ్ధం
- 3 గేదెలకు తీవ్ర గాయాలు
- 5 ఎకరాల వరిగడ్డి వాము దగ్ధం

విశాలాంధ్ర - ఘంటసాల : ఉలవల దాలి వలన సంభవించిన అగ్ని ప్రమాదంలో గేదలచావిడి 5 ఎకరాల గడ్డివామ పూర్తిగా తగలబడిన సంఘటన మండల కేంద్ర మైన పెద్దగూడెంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. అగ్నిమాపక అధికారులు, బాధితులు అందించిన వివరాలు మేరకు ఘంటసాల పెద్దగూడెంకు చెందిన కొడాలి భాస్కరరావుకు గేదెల చావిడి వద్ద ఉలవల దాలి వలన జరిగిన అగ్నిప్రమాదంలో చావిడి పూర్తిగా దగ్ధం కాగా చావిడిలో ఉన్న మూడు గేదెలు తీవ్ర గాయాలు అవడంతో పాటు 5 ఎకరాల గడ్డి వాము కాలిపోయింది.అయితే అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి మంటలను అదుపు చేయడంతో పాటు చావిడిలో నిద్రిస్తున్న భాస్కరరావును బయటకు రక్షించడమే కాక మొవ్వ ఫైర్‌స్టేషన్‌కు అందించారు. సంఘ టనా స్థలానికి చేరుకున్న మొవ్వ ఫైర్ సిబ్బంది ఇన్‌ఛార్జి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లీడింగ్ ఫైర్ మాన్ టి.నాగప్రసాద్, హోంగార్డు జి.నాగరాజు స్థానిక యువకులు సహకారంతో మంటలను అదుపు చేశారు. సకాలంలో మం టలు అదుపు చేయడంతో చావిడి చుట్టు పక్కల ఉన్న తాటాకు ఇళ్లకు మంటలు అంటు కోకుండా కాపాడారు. అగ్నిప్రమాదంలో తీవ్ర గాయాలైన 3 గేదెలను ఘంటసాల పశువైద్య శాలలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో సుమారు 3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

ప్రకటన

నా క్లయింట్ యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రామవరప్పాడు, విజయవాడ బ్రాంచ్ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా **తోటకూర రామారావు గారి కుమారుడు బసవ శంకర రావు గారికి** చెందిన దిగువ షెడ్యూల్ ఆస్తులను హామీగా ఉంచుకొని ఋణము మంజూరు చేయవలసిందిగా, నా క్లయింట్ బ్యాంకును అభ్యర్థించియున్నారు. ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులను మొదటగా **కపిలవాయి వెంకటేశ్వర రావు కుమారుడు కపిలవాయి వెంకట సత్య శివరామ కృష్ణ ప్రసాద్ గారు 1998లో** ఇతరులకు విక్రయించగా తదుపరి పలు విక్రయములు జరిగి, చివరిగా **తోటకూర రామారావు గారి కుమారుడు బసవ శంకర రావు గారు ది.25-04-2016న దాక్యుమెంట్ నెంబర్ : 2248/2016 మరియు దాక్యుమెంట్ నెంబర్ : 2249/2016 మరియు 16-07-2016న దాక్యుమెంట్ నెంబర్: 3573 /2016** కొనుగోలు చేసియున్నారనియు, అప్పటినుంచి ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులు వారి సంపూర్ణ హక్కు భుక్తములు కలిగి ఉన్నారని, ఆ సదరు ఆస్తిని వారు యాక్సిక్ బ్యాంకు విజయవాడ నందు తనఖా చేసి ఋణము పొందుట తప్ప మరి ఏ విదమైన లావాదేవీలు చేసియుండలేదని తెలిపియున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనను ఏ విధమైన చెల్లదగు అభ్యంతరములు, భాగలబ్ధి తగాదాలు వగైరాలు ఏమైనా ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుంచి **7 రోజులలోపు** ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవలసినది. లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింట్‌చే లోన్ ప్రాసెస్ చేయబడును. తదుపరి వచ్చు క్లైములు అభ్యంతరములు నా క్లయింట్‌ను ఏ విధముగా బైండ్ చేయజాలవు. **అస్తి షెడ్యూల్:** <u>**Item No:1**</u> ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన **R.S. No: 287/2A,** డోర్ నెం: 32-129లో ఆస్బెస్టాస్ షెడ్‌తో కూడిన నివాస స్థలంకు **హద్దులు:- తూర్పు:** 30.0 అడుగుల వెడల్పు రోడ్డు. **దక్షిణం:** దాసు లక్ష్మి శ్రీను & ఇతరుల ఆస్తి. **పడమర:** 32.0 అడుగుల వెడల్పు రోడ్డు. **ఉత్తరం:** తోటకూర పూర్ణ చంద్రరావు ఆస్తి. పై నాలుగు హద్దులు మధ్య గల చ.గ 384.42 లేక చ. మీ 321.42 ర్లు ఆస్బెస్టాస్ షెడ్తో కూడిన నివాస స్థలం అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కుల తో సహా. <u>**Item No: 2**</u> ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలోని **R.S. No: 287/2A,** డోర్ నెం: 32-129లో నివాస స్థలంకు **హద్దులు: తూర్పు:** 30.0 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** తోటకూర బసవ శంకర్ ఆస్తి. **పడమర:** 32.0 అడుగుల వెడల్పు రోడ్డు. **ఉత్తరం:** సిరిబోయిన శివాజీ మరియు ఇతరుల ఆస్తి. పై నాలుగు హద్దులు మధ్య గల చ.గ 383.60 లేక చ.మీ 320.739 ర్లు నివాస స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా. <u>**Item No:3**</u> ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన **R.S. No: 287/2P,** సమీప డోర్ నెం: 32-40లో నివాస స్థలంకు **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** పాలడగు గోపాల కృష్ణయ్య ఆస్తి. **పడమర:** పజ్జా రాధిక ఆస్తి. **ఉత్తరం:** పాలడగు గోపాల కృష్ణయ్య ఆస్తి. పై నాలుగు హద్దులు మధ్య గల చ.గ 158.33 లేక చ. మీ 132.38 ర్లు నివాస స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా.

M.S. Krishna, Jyothi Peswani,
Advocates, # 29-14-24, 1st Floor,
Prakasam Road, Govenorpet,
Vijayawada-2. cell: 9866300425.

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు):- (1) ఎం/ఎస్. సాయిబాబా ఫీ స్వీట్స్ అండ్ బేకరీ దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కె.శ్రీనివాసరావు (రుణగ్రహీత), (2) శ్రీ కునుకు శ్రీనివాసరావు, తండ్రి లేటు సుబ్బారావు కునుకు _ (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి కునుకు వెంకట విజయ భర్త కునుకు శ్రీనివసరావు (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **తేదీ: 17.07.2024 నాటికి రూ.26,85,235/- (ఇరవైఆరు లక్షల ఎనభై ఐదు వేల రెండువందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **25 జులై, 2024** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: 27 జులై, 2024**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **తేదీ: 17 అక్టోబరు, 2024** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **తేదీ: 17.07.2024 నాటికి రూ.26,85,235/- (ఇరవైఆరు లక్షల ఎనభై ఐదు వేల రెండువందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ-ఆస్తి వివరాలు(ఎఫ్ఎఫ్ఎస్ఎల్‌కు తనఖా పెట్టిన స్థిరఆస్తి యొక్క వివరాలు): కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ జిల్లా, గుడివాడ మున్సిపాలిటీ, 5వ వార్డు, గుడివాడ గ్రామం, ఆర్.ఎస్.నం.43/1, అసెస్‌మెంట్ నం.106800820, డి.నం.5/28-1-15 ఆధారంగా గల ఆర్‌సిసి భవనంతో పాటు 145.2/9 చదరపు గజాల స్థలం. **హద్దులు: తూర్పు :** సాంభాంగి రంగారావు ఆస్తి-100 లింకులు; **దక్షిణం:** సొంతి శ్రీహరిరావు ఆస్తి-30 లింకులు, **పడమర:** సంభాంగి రంగారావు ఆస్తి-100 లింకులు, **ఉత్తరం:** సొంతి మధుసూదనరావు ద్వారా వదిలివేయబడిన 9లింకుల వెడల్పు దారి -30 లింకులు. ఈ సరిహద్దుల పరిధిలో ఆర్‌సిసి భవనంతో పాటు 145.2/9 చదరపు గజాలు లేదా121.40 చదరపు మీటర్ల విస్తీర్ణం. **కునుకు శ్రీనివాసరావు సొంత ఆస్తి**

ప్రదేశము : కృష్ణా జిల్లా
తేదీ : 17/10/ 2024

సం/- (అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

లోకేష్‌కు ఎస్‌వీఎల్ విద్యార్థుల సాయం

విశాలాంధ్ర - అవనిగడ్డ : నక్కవాని దారి గ్రామా నికి చెందిన, ఎస్.వి.ఎల్ క్రాంతి డిగ్రీ కాలేజ్‌లో మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థి పచ్చ లోకేష్ కు ఎస్.వి.ఎల్ క్రాంతి డిగ్రీ కళాశా లకు చెందిన డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు తమ వంతు సాయంగా నిత్యవసర సరుకులు, కూరగాయలను అందించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఏర్పాట్లు కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడకార్పొరేషన్ : నగరంలో ఘనంగా జరిగనున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లును నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అక్టోబర్ 21వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు అవసరమైన పార్కింగ్, గ్రౌండ్ ఏర్పాట్లు, పెరేడ్ మార్కింగ్ ట్రాక్స్, త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేడుకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వేడుకలు పక్కకు జరగాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఇన్‌చార్జి సీఎంఓహెచ్ డాక్టర్ సురేష్ బాబు, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కష్టపడుతున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి అన్నారు. శుక్రవారం రూరల్ మండలంలోని రామనపూడి, తట్టివర్రు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు వెనిగండ్ల రామకృష్ణతో కలసి రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి పాల్గొన్ని రూ.46 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ గుడివాడ అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కష్టపడుతున్నారన్నారు. రూ.21 లక్షల నిధులతో రామనపూడిలో, రూ.25 లక్షల నిధులతో తట్టివర్రు గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కేవలం సంక్షేమానికి పరిమితం అయితే తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తాసిల్దార్ కోటేశ్వరరావు, ఎండిఓ విష్ణుప్రసాద్, పంచాయితీ డిఇ రవి, ఏఇ అట్లూరి వెంకటేశ్వరావు, రామనపూడి కూటమి నాయకులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

జాతీయస్థాయి రెజ్లింగ్‌కి కేబీఎన్ విద్యార్థి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ నున్న లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 బాలుర రెజ్లింగ్ పోటీలో తమ కళాశాల విద్యార్థులు ఎం లక్ష్మీనారాయణ, ఎం బంగారు రెడ్డి సీనియర్ సి ఎస్ ఈ విభాగానికి చెందిన తమ కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో సత్తా చాటి ఎం లక్ష్మీ నారాయణ గోల్డ్ మెడల్ సాధించగా ఎం బంగారు రెడ్డి బ్రాంచ్‌మెడల్ సాధించడం జరిగినది అంతేకాకుండా ఎం లక్ష్మీనారాయణ ఈనెల 23 నుంచి ఉత్తర ప్రదేశ్ లో జరగబోయే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక అయ్యాడని ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు తెలియజేశారు. విద్యార్థులని కళాశాల వ్యాయామ విభాగాధిపతి శ్రీ డి హేమచంద్రరావుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి విజయ్ బాబు హాలో అధ్యాపకులు అభినందించారు అభినందించారు.

డ్రెయిన్లు నిర్మాణంలో తాత్కాలిక మార్గం కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : డ్రెయిన్ల నిర్మాణం, మరమ్మత్తుల సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాత్కాలిక మార్గ సౌకర్యాన్ని కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశించారు. స్థానిక ఈఎస్ఐ హాస్పిటల్, గుణదల తదితర ప్రాంతాల్లో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్‌కి వెళ్లేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాత్కాలిక దారిని ఏర్పాటు చేసి, త్వరితి గతిన అక్కడి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన ప్రాంతాల్లో ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా తాత్కాలిక దారిని ఉపయోగించే విధంగా చర్యలు తీసుకుని డ్రెయిన్లు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్ షర్మిలకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం విమానాశ్రయంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెసు నాయకులు రాష్ట్ర ముస్లింమైనార్టీ చైర్మన్ సాలిదాదా గాంధీ గన్న వరం నియోజకవర్గ ఎయిర్ పోర్ట్‌లో కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి వీరితో పాటు మచిలీపట్నం మైనార్టీ అధ్యక్షులు షేక్ చాన్‌బాషా కంకిపాడు మండల ప్రెసిడెంట్ ఎదరవర్మ, షేక్ షబ్బీర్, మహమ్మద్ అలీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు కబడ్డీ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 21న ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేటలో కృష్ణాజిల్లా గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోజరిగేకబడ్డీ పోటీలకు పామర్రు నియోజకవర్గం నుంచి క్రీడాకారుల ఎంపిక నిర్వహించినట్లు నియోజకవర్గ ఫెడరేషన్ సమన్వయకర్త అప్పి కట్ల జవహర్ బాబు, మొవ్వమండల ఫెడరేషన్ సమన్వయ కర్త కూనపరెడ్డి మోహనకృష్ణ చంద్ స్థానిక విలేకరులకు తెలిపారు. అండర్ 14, అండర్ 17 లలో వేర్వేరుగాబాలబాలికల విభాగాలలో క్రీడాకారులను ఎంపిక చేసినట్లు వారు వివరించారు.

30 మిలియన్ పిల్లలను చేరుతున్న డెట్టాల్ బనేగా స్వాస్థ్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రెకిట్స్ ఫ్లాగ్ షిప్ కాంపైన్, డెట్టాల్ బనేగా స్వాస్థ్ ఇండియా (బిఎస్ఐ) అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024ను సంబరంలో భాగంగా, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం చేతులు కడుక్కోవడం యొక్క ప్రాధాన్యతపై దేశ వ్యాప్తంగా 30 మిలియన్ పిల్లలకు అవగాహన కల్పిస్తోంది 'క్లీన్ హ్యాండ్స్ ఫర్ ఆల్: అడ్వాన్సింగ్ హెల్త్ ఈక్విటీ త్రూ హైజీన్' ఇతివృత్తంగా, ఈ కార్యక్రమం అన్ని స్థాయిలకు చెందిన పిల్లలకు ప్రధానమైన పరిశుభ్రత గురించి అవగాహన ఉండాలని, ఎవరూ ఈ విషయంలో వెనకబడకూడదని నిర్ధారించడంలో డెట్టాల్ బిఎస్ఐ యొక్క నిబద్ధతను తెలియచేస్తోంది.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, నల్లచెరువు 18వ లైను, డోరు నెం.26-29-88రు కాపురస్తులు **మొహమ్మద్ ఖాదర్ మొహియుద్దీన్ గారి కుమారుడు మొహమ్మద్ ఫసీం మొహిద్దీన్ (సెల్: 7075759399)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **U2209833** ఒరిజినల్‌ను ది.14-10-2024న గుంటూరు బస్టాండ్‌లో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ప్రకటన

యిందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన గుంటూరు జిల్లా, తాడేపల్లి, మహానాడు, వై.యస్.ఆర్. ఫస్ట్ రోడ్డు, రోడ్డు నెం.1, డోర్ నెం.12/821రు కాపురస్తులు (లేటు) మిర్జా అలి గారి కుమారుడు అహ్మద్ అలి ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని క్రయం పొందుటకు కొంత టోకెన్ అడ్వాన్సు అమౌంట్‌ను లోగడ విజయవాడ కాపుర స్తులు శివలాల్ గారి కుమారుడు రాజ పురోహిత్ భీమ్‌సింగ్ గారికి చెల్లించి యున్నారు. అయితే రాజపురోహిత్ భీమ్‌సింగ్ గారు **5-3-2010**వ తేదీన పడ్లమూడి మల్లేశ్వరరావు గారి కుమారుడు అసురకాంత్ గారి వద్ద నుండి విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొంది, దానిని ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.వో. వారి కార్యాలయంలో డాక్యుమెంటు **నెం.649/2010**వ రిజిష్టరు పొందియున్న స్థిరాస్తి అనగా గొల్లపూడి గ్రామం తాలూకు రీ.సర్వే నెం. 127/1ఎ ర్లు దాఖలా ప్లాటు నెం.11రులో పడమర వైపున గల చ.గ.117.11 ర్లు, సమీప డోర్ నెం.24-70ర్లు దాఖలా స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.11 పార్టు దాఖలా మిగిలిన స్థలం, **దక్షిణం:** ప్లాటు నెం.12, **పడమర:** రోడ్డు, **ఉత్తరం :** రోడ్డు, ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.117.11లు స్థిరాస్తి, యిందు గల. ఆర్.సి.సి. బిల్డింగు మరియు యిందలి యావత్తు యీజ్మెంటు హక్కులతో సహా అనుభవిస్తూయున్నారు. అయితే నా క్లయింట్ అయిన అహ్మద్ అలి, రాజ పురోహిత్ భీమ్ సింగ్‌గారి వద్ద నుండి విక్రయ దస్తావేజును వ్రాయించుకొని రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధపడివున్నారు. గాన ఒకవేళ ఎవరికైనా ఈ స్థిరాస్తిపై ఎలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు, క్లయిమ్స్, కోర్టు అటాచ్మెంట్సు, జప్తులు, ష్యూరిటీలు, మార్టిగేజెస్ మరియు కోర్టు వ్యవహారములు ఏమైనా వుండే యెడల, ఈ తేది లగాయితు 7 రోజులు లోపుగా ఈ క్రింది చిరునామాలో స్వయంగా లేక వ్రాత పూర్వకంగా సంప్రదించగలరు. అలాగాక ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు నా క్లయింట్‌ను ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

G. SIVA PRASADA RAJU, B.Com., B.L.
ADVOCATE & NOTARY, Regd.No: 5758
#23-5-6, Vandanapu Vari Street,
Satyanarayanapuram, VIJAYAWADA-520011

ప్రకటన

నా క్లయింట్ యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, రామవరప్పాడు, విజయవాడ బ్రాంచ్ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా **తోటకూర బసవ శంకరరావు గారి భార్య వెంకట లక్ష్మి గారు** చెందిన దిగువ షెడ్యూల్ ఆస్తిని ఆవిడ తదనంతరం ఆవిడ భర్తగారు ఐన **తోటకూర బసవ శంకర రావు మరియు వారి పిల్లలు సాయి శ్రీనివాస్ సుజితలకు** సంక్రమించి యున్నదీ అని మరియు సదరు **తోటకూర వెంకట లక్ష్మి గారు లేట్ తాతినేని అంజయ్య** అనువంశికము ఆస్తి ఆయన **కుమారుడు నాగ వెంకట సాంబశివరావు మరియు ఆయన భార్య తాతినేని రాధయమ్మ మరియు నాగ వెంకట సాంబ శివరావు గారి సంతానం అజయ్ మరియు లక్ష్మి సుదీప్తి వారలకు** చెంది యుండుట వలన వారి వద్ద నుంచి విక్రయము **ది.02-05-2009 డాక్యుమెంట్ నెంబర్ 1252/2009ను** పొంది ఉన్నారని సదరు ఆస్తిని వారు యాక్సిస్ బ్యాంకు విజయవాడ నందు తనఖా చేసి ఋణము పొందుట తప్ప మరి ఏ విధమైన లావాదేవీలు చేసియుండలేదని తెలిపియున్నారు. సదరు ఆస్తిని హామీగా ఉంచుకొని ఋణము మంజూరు చేయవలసిందిగా, నా క్లయింట్ బ్యాంకును అభ్యర్థించియున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనను ఏ విధమైన చెల్లదగు అభ్యంతరములు, భాగ లబ్ధి తగాదాలు వగైరాలు ఏమైనా **ఉన్నచో** ఈ ప్రకటన **తేదీ** నుంచి **7 రోజులలోపు** ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిస్టర్ పోస్ట్‌ద్వారా పంపవలసినది. లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింట్‌చే లోన్ ప్రాసెస్ చేయబడును. తదుపరి వచ్చు క్లైములు అభ్యంతరములు నా క్లయింట్‌ను ఏ విధముగా బైండ్ చేయజాలవు. **ఆస్తి షెడ్యూల్:** ఇబ్రహీంపట్నం గ్రామం మరియు మండలంలో ఆమోదించబడిన V.G.T.M UDA L.P. No:8/2008 ప్రకారం R.S.No.182/2, ప్లాట్ నెం: 74లో నివాస స్థలం **హద్దులు: తూర్పు:** 40.0 అడుగుల వెడల్పు రోడ్డు. **దక్షిణం:** ప్లాట్ నెం: 75, **పశ్చిమం:** ప్లాట్ నెం: 73 ఆస్తి. **ఉత్తరం:** 40.0 అడుగుల వెడల్పు రోడ్డు. పై నాలుగు హద్దులు మధ్య గల చ.గ 330 లేక చ.మీ 275.92 ర్లు నివాస స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా.

M.S. Krishna, Jyothi Peswani,
Advocates, # 29-14-24, 1st Floor,
Prakasam Road, Govenorpet,
Vijayawada-2. cell: 9866300425.

ప్రకటన

నా క్లయింట్ యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రామవరప్పాడు, విజయవాడ బ్రాంచ్ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా **మల్లంపాటి చిన్న నరసింహారావు గారి కుమార్తె నీలిమకు వారి తల్లి గారు ఐన మల్లంపాటి పద్మావతి గారు మల్లంపాటి సోమయ్య గారు వారి భార్య భుమ్మక్క గారు** వారి స్వార్జితము ఐన ఆస్తులను వారి కుటుంబసభ్యుల **21-04-2005** సంవత్సరమున **డాక్యుమెంట్ నెంబర్ :4775/2005** గా పార్టిషన్ చేసుకున్న ఆస్తిలో వచ్చిన సి-షెడ్యూల్ దాఖల ఆస్తిలో ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని **మల్లంపాటి నీలిమకు** అందచేసి ఉన్నారని సదరు నీలిమ గారి సోదరీలు ఐన **మల్లంపాటి జ్యోత్స్న, భర్త అరవిందకుమార్, చిట్టినేని స్వప్న భర్త సతీష్ కుమార్** కూడా సదరు దాఖలు దస్తావేజు **డాక్యుమెంట్ నెంబర్: 3500/2007**ను రాటిఫై చేసియున్నారని సదరు ఆస్తిని హామీగా ఉంచుకొని ఋణము మంజూరు చేయవలసిందిగా నా క్లయింట్ బ్యాంకును అభ్యర్థించియున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనను ఏ విధమైన చెల్లదగు అభ్యంతరములు, భాగ లబ్ధి తగాదాలు వగైరాలు ఏమైనా ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుంచి **7 రోజులలోపు** ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవలసినది. లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింట్‌చే లోన్ ప్రాసెస్ చేయబడును. తదుపరి వచ్చు క్లైములు అభ్యంతరములు నా క్లయింట్‌ను ఏ విధముగా బైండ్ చేయజాలవు. **ఆస్తి షెడ్యూల్:** విజయవాడ టౌన్, సూర్యారావు పేటలోని వార్డు నం:9, ఎన్.టి.యస్ నం: 7, డోర్ నం: 29-37-1, నివాస స్థలం **హద్దులు: తూర్పు:** పులివర్తి నాగయ్య గారి ఆస్తి, **దక్షిణం:** దాసరివారి వీధి అనే మున్సిపల్ రోడ్. **పడమర:** వల్లూరి మాణిక్యమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** కార్ల్ మర్క్స్ రోడ్ అనే మున్సిపల్ రోడ్. పై నాలుగు హద్దులు మధ్య గల **చ.గ 300 లేక చ. మీ 250.839 ర్లు** నివాస స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా.

M.S. Krishna, Jyothi Peswani,
Advocates, # 29-14-24, 1st Floor,
Prakasam Road, Govenorpet,
Vijayawada-2. cell: 9866300425.

ప్రజలపై భారం మోపొద్దు

విశాలాంధ్ర-వత్సవాయి : నూతన ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరంలో వాడుకున్న విద్యుత్‌కి ఇప్పుడు అదనంగా బిల్లులు కట్టాలని ట్రూ అప్ పేరుతో 8114 కోట్ల రూపాయలను వసూలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించింది, ప్రతిపక్షంలో ఉండగా రూపాయి కూడా పెంచమని చెప్పి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని మండల సభ్యులు రాము అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని గత ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చారాని కానీ ఇప్పుడు అధి కారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని హామీని అమలు పరచాలని పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించి పేద మధ్యతరగతి పరిశ్రమలకు ప్రజలందరికీ కూడా భారాన్ని తగ్గిం చాలని చెప్పి డిమాండ్ చేశారు మండల కమిటీ సభ్యులు కే.కొండయ్య నాయకులు గంగుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వోల్గా ఆర్చరీ అకాడమీని సందర్శించిన శాప్ చైర్మన్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ మహానాడు రోడ్డులోని చెరుకూరి వోల్గా ఆర్చరీ అకాడమీని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధి, కార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ స్వాగతించి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్చరీ క్రీడాకారులు శాప్ చైర్మన్ని కలిసి పరిచయం చేసుకున్నారు. ఆర్చరీ క్రీడలో తాము గెలుచుకున్న మెడల్స్ గురించి వివరించారు. ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ అకాడమీలో క్రీడాకారులందరూ నేషనల్స్‌కు సెలెక్ట్ అయ్యి పోటీలకు సిద్ధంగా ఉన్నారన్నారు. అకాడమీకి కావాల్సిన వసతులు గురించి శాప్ చైర్మన్‌కి విన్నవించారు.

దీనిపై శాప్ చైర్మన్ మాట్లాడుతూ అకాడమీకి కావాల్సిన వసతులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందు క్రీడాకారుల తీసుకుంటున్న శిక్షణను పరిశీలించారు.

డ్రోన్ షో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 22 సాయంత్రం పున్నమి ఘాట్, బబ్బురి గ్రౌండ్స్‌లో 5000 డ్రోన్లతో జరిగే డ్రోన్ షో ఏర్పాట్లును ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా, నగరపాలక సంస్థ కమి షనర్ ధ్యానచంద్ర, సబ్ కలెక్టర్ కే.చైతన్య శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ షోకు అవసరమయ్యే ఏర్పాట్లలో భాగంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖు లకు, ప్రజలకు కనువిందు చేసే డ్రోన్ షోకు, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ పర్యట నలో చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సర్వే డిప్యూటీ ఇనస్పెక్టర్ బేగ్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర చేస్తున్న సమయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకో వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు పూర్తయిందని , ఇంకా ఆలస్యం చేస్తే డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికులకు ఒక నెల జీతం అదనంగా చెల్లించాలి

– సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నగరాన్ని చిన్నా భిన్నం చేసిన బుడమేరు వరదలలో పగలు, రాత్రి శ్రమిం చిన పారిశుద్ధ్య కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా చెల్లించాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శు క్రవారం 59వ డివిజన్ సింగ్ నగర్ శానిటరీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన మున్సిపల్ కార్మికుల కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. కోటేశ్వర రావు మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏఐటీ యూసీ కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతుందన్నారు. కార్మికులు సాధించుకున్న ప్రతి రాయితీలో ఏఐటీ యూసీ కృషి ఉందన్నారు. విస్తరిస్తున్న నగరాన్ని దృష్టిలో ఉంచు కుని పారిశుద్ధ కార్మికుల సంఖ్యపెంచాలని కోరారు. అన్ని రకాల పెండింగ్ బకాయి లను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24వ తేదీ గురువారం గాంధీ నగర్‌లోని హనుమంత రాయ గ్రంథాల యంలో నిర్వహించ నున్న విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలి ప్రజారోగ్యం కాపాడటం కోసం నిత్యం కష్టపడుతున్న మున్సిపల్ కార్మికు లకు కనీస వేతన చట్టం అమలు చేయా లని ఏఐటీయూసీ విజయవాడ నగర ప్రధాన కార్య దర్శి మూలి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 49వ డివిజన్, టైలర్ పేట శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేత నం ఇవ్వాలన్నారు. ఒప్పంద కార్మికులకు యూని ఫారం, చెప్పులు, సబ్బులు, ఆయిల్ ఇవ్వాలన్నారు. ఒప్పంద కార్మికులను క్రమబద్దీకరించాలని డిమా ండ్ చేశారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్. ఆంజనేయులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయ కులు తెద్దు వెంకటేశ్వరరావు, నగర నాయకులు బుద్దె రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నా యకులు జెక్కి జేమ్స్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-గుడివాడ : శనివారం గుడివాడ పట్టణ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
యస్‌యమ్ఇ బ్రాంచి, గుంటూరు-06830, 3-28-1914, జి.సుదక్షిణదేవి కాంప్లెక్స్, 3వ అంతస్తు, క్రోమా మాల్‌పైన, బృందావన్ గార్డెన్స్ 3వలైను, మెయిన్ రోడ్డు, స్పెన్సర్స్ ఎదురు, గుంటూరు-522006, ఫోన్: 0863-2231313

స్వాధీనత ప్రకటన Appendix IV & రూల్ 8(1) (స్థిరాస్థుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి (06830), గుంటూరు** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మెస్సర్స్ లక్ష్మి జిన్నింగ్ మిల్ తరఫున యజమానురాలు : శ్రీమతి నిశ్శంకరరావు లక్ష్మి సరోజిని**, ఫ్లాట్ నెం.201, పట్టాభి ప్యారడైజ్, 2వ లైను, శ్యామలా నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **హామీదారులు : 1) శ్రీమతి నిశ్శంకరరావు లక్ష్మి సరోజిని, భర్త : శ్రీ నిశ్శంకరరావు సుబ్బారావు**, ఫ్లాట్ నెం.201, పట్టాభి ప్యారడైజ్, 2వ లైను, శ్యామలా నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **2) శ్రీమతి మేక విజయలక్ష్మి, భర్త : యమ్. వెంకటేశ్వర్లు**, 5-128, కొత్త స్కూల్ వీధి, లాల్‌పురం, గుంటూరు-522017 వారిని నోటీసులో ఉదహరించబడిన **ది.13-08-2024 నాటికి రూ.66,29,246/- (అక్షరాల అరవైఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల నలభైఆరు రూపాయలు మాత్రము)** ప్లస్ తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించనందున ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.13-08-2024 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.** నోటీసు రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపడమైనది.

ఋణగ్రహీత/ హామీదారులు బకాయిసొమ్మును మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.18-10-2024** న దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత** తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకువారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.13-08-2024 నాటికి రూ.66,29,246/-** (అక్షరాల అరవైఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల నలభైఆరు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి (06830), గుంటూరు వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత/ హామీదారులు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్తుల వివరములు

దిగువ పేర్కొనబడిన తనఖావుంచబడిన ఆస్తులు మెస్సర్స్ లక్ష్మి జిన్నింగ్ మిల్, గుంటూరు కొరకు తనఖావుంచబడినవి. (బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్తి దస్తావేజుల వివరములు షెడ్యూలు-బి నందు పేర్కొనబడినవి).

షెడ్యూలు - సి : (పార్ట్-1) : (దస్తావేజులో తెలిపిన తనఖావుంచబడిన ఆస్తి వివరములు అనగా ప్రస్తుత ఆస్తులు స్టాక్స్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కంస్యూమబుల్ స్టోర్స్ & స్పేర్స్ మరియు తనఖావుంచబడిన చరాస్తులు, ప్లాంట్ మరియు మిషనరీ మొదలగునవి షెడ్యూలు-బి) (ప్రైమరీ)
(పార్ట్-2) : ఆస్తి వివరములు : తనఖావుంచబడిన ఆస్తులు **1) గుంటూరు-522006, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, శ్యామలా నగర్, 2వ లైను, వార్డు నెం.2, డి.నెం.228/బి, డోరు నెం.2-14-13/4, కొత్త డోరు నెం.9-2-130 నందు పట్టాభి ప్యారడైజ్ లో శ్రీమతి నిశ్శంకరరావు లక్ష్మి సరోజిని, భర్త : యన్. సుబ్బారావు నివాస ఫ్లాట్ నెం.201 కు చెందినవి., 2) శ్రీమతి మేక విజయలక్ష్మి, భర్త : యమ్. వెంకటేశ్వర్లు**, 5-128, కొత్త స్కూల్ వీధి, లాల్‌పురం, గుంటూరు-522017 కు చెందినవి.
బ్యాంకుకు తనఖావుంచబడిన దస్తావేజులు/డీడ్స్/ షెడ్యూలు బి లో తెలిపిన స్థిరాస్తి వివరములు.

తనఖావుంచబడిన ఆస్తి వివరములు

ఆస్తి నెం.1 : రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.8003/2018 ప్రకారం శ్రీమతి నిశ్శంకరరావు లక్ష్మి సరోజిని, భర్త : యన్.సుబ్బారావు, గుంటూరుకు చెందిన ఆస్తి : షెడ్యూలు - ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, రెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఏరియా ప్రస్తుతం గుంటూరు న్యూ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని గుంటూరు గ్రామము, డి.నెం.277 నందు మొత్తం ఎ.12.92 సెంట్ల విస్తీర్ణములో ఎ.4.48 సెంట్ల విస్తీర్ణమును విజిటియమ్, ఉడా, విజయవాడ వారి యల్.పి.నెం.ఇ1/328/9 నందు లే అవుట్ అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం ప్లాట్లుగా మార్చిన తరువాత ప్లాట్ నెంబర్లు 34,35 మరియు 36 కలుపుకొని మొత్తం 1000 చ॥గ॥ల విస్తీర్ణములో ప్లాట్ నెంబర్లు 34,35 మరియు 36 లో తూర్పున గల 800 చ॥గ॥ల విస్తీర్ణము మరియు తూర్పు వైపున గల 90 చ॥గ॥ల విస్తీర్ణము, మొత్తం కలుపుకొని ప్లాట్ నెం.33కి చెందిన 890 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలములో 200 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన "వైట్ లీఫ్స్" అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : 33 అ॥ల వెడల్పుగల రోడ్డు 53-00 అ॥, **దక్షిణం** : ప్లాట్ నెంబర్లు 23,24 మరియు 25 లోని మొత్తం స్థలము మరియు ప్లాట్ నెం.26 యొక్క భాగము 151-1½ అ॥, **పడమర** : గాజుల మార్కండేయులుకు చెందిన ప్లాట్ నెం.33 యొక్క స్థలము 53-00 అ॥, **ఉత్తరం** : 33 అ॥ల వెడల్పుగల రోడ్డు 151-1½ అ॥. పై హద్దుల మధ్యగల 890 చ॥గ॥లు లేదా 744.12 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము. అందులోని **షెడ్యూలు - బి** : "వైట్ లీఫ్స్" అపార్ట్‌మెంట్‌లో 2వ అంతస్థులో ఒక ఫ్లాట్ నెం.303 కి చెందిన అవిభాజ్యపు, అనిర్దేశ్యపు మరియు విభజించుటకు వీలుగాలేని 44.5 చ॥గ॥లు లేదా 37.20 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : శూన్యాకాశము మరియు లిఫ్ట్, **దక్షిణం** : శూన్యాకాశము, **పడమర** : శూన్యాకాశము, **ఉత్తరం** : ఉమ్మడి వరండా. పై హద్దుల మధ్య 1040 చ॥అ॥ల ప్లింత్ ఏరియా విస్తీర్ణములో నిర్మించిన "వైట్ లీఫ్స్" అపార్ట్‌మెంట్‌లో 2వ అంతస్థులో ఫ్లాట్ నెం.303 కి చెందిన ఉమ్మడి ఏరియా కలుపుకొని, అన్ని ఉమ్మడి కలుపుకొని, జాయింట్ మరియు అనుభుక్తపు హక్కులు కలుపుకొని స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక చిన్నకారు పార్కింగ్ ఏరియాతో సహా ఆస్తి.

ఆస్తి నెం.2 : రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4815/2002 ప్రకారం శ్రీమతి మేక విజయలక్ష్మి, భర్త : యమ్. వెంకటేశ్వర్లు, లాల్‌పురం, గుంటూరుకు చెందిన ఆస్తి. షెడ్యూలు : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, లాల్‌పురం గ్రామపంచాయతీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామము, డి.నెం.344/ఎ నందు మొత్తం ఎ.1.93 సెంట్ల విస్తీర్ణములో నాకు హక్కుగా కలిగిన 871 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలములో దక్షిణంవైపున గల 292 చ॥గ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : అభ్యర్థి నుండి తన్నీరు రామమోహనరావు కొనుగోలుచేసిన స్థలము 36-00 అ॥; **దక్షిణం** : యడ్లపల్లి సౌభాగ్యరావు మొ॥ వారి యొక్క స్థలము 73-00 అ॥; **పడమర** : 9 అ॥ల వెడల్పుగల రోడ్డు 36-00 అ॥, **ఉత్తరం** : అభ్యర్థి నుండి అళ్ళ భిక్షాపతి కొనుగోలుచేసిన స్థలము 73-00 అ॥. ఈ హద్దుల మధ్యగల 292 చ॥గ॥లు లేదా 244.14 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము.

సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ 13 ప్రకారం బ్యాంక్ యొక్క వ్రాతపూర్వక నోటీసు లేకుండా పైన పేర్కొన్న తనఖాఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని తెలియజేయడమైనది.

మెస్సర్స్ లక్ష్మి జిన్నింగ్ మిల్, గుంటూరు వారి అభ్యర్థన మేరకు జారీచేయబడిన మరియు చెల్లించవలసిన బకాయి బిల్లులు, బ్యాంక్ గ్యారెంటీలు మరియు లెటర్ ఆఫ్ క్రెడిట్ క్రింద ఉత్పన్నమయ్యే బకాయిలను తిరిగి చెల్లించమని మీకు తెలియజేసే హక్కులను బ్యాంక్ కలిగి ఉంది.

చట్టంలోని ఏవైనా వర్తించే నిబంధనల ప్రకారం ఇది అవసరమని భావించినందున, చట్టపరమైన చర్యలపై అనేక ఇతర చర్యలను ప్రారంభించే బ్యాంక్ హక్కుకు ఈ నోటీసు పక్షపాతం లేకుండా ఉంది.

ప్రదేశం : గుంటూరు, తేది : 18-10-2024 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ గుంటూరు బ్రాంచి, గుంటూరు.

విద్య, గృహ, నిర్మాణ రంగాలకు రుణాలు మంజూరు చేయాలి

కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక(ఎమ్మెస్ ఎం ఈ) రంగంతో పాటు విద్య, గృహ నిర్మాణ రంగాలకు బ్యాంకులు ఇతోధికంగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ బ్యాంకర్లకు సూచించారు.బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శు క్రవారం కలెక్టరేట్లో మీకోసం మీటింగ్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత జిల్లాగా గత డీసీసీ సమావేశంలో ప్రకటించిన విషయం కలెక్టర్ గుర్తుచేస్తూ, రుణాలు మరో ఏడాది పాటు రిస్ట్రక్చరింగ్ చేయాలని జారీ చేసిన ఆర్.బి.ఐ. సర్కులర్ నిబంధనలు అన్ని బ్యాంకులు అమలు చేయాలని అన్నారు. రివర్స్ మార్ట్ గేజ్ స్కీం అమలు కావడం లేదని సీనియర్ సిటిజన్స్ నుండి ఫిర్యాదులు వచ్చాయని, బ్యాంకులు ఈ విధానం అమలు చేయాల న్నారు. ఆక్వా రైతులకు రుణాల పంపిణీ సంబంధించి, దరఖాస్తు చేసిన వారికి కేడిసిసి బ్యాంక్ వద్ద 80 శాతం పెండింగ్ ఉన్నాయని, రుణాల మంజూరు వేగవంతం చేయాలన్నారు. వివిధ బ్యాంకులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు సాధించుటకు కృషి చేయాలని బ్యాంకులకు సూచించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం జయవర్ధన్, ఆర్బీఐ మేనేజర్ ఎంకే సునీల్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం రాజేష్, యూనియన్ బ్యాంక్ ఉప ప్రాం తీయ నిర్వహణ అధికారి తాతాజీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆర్ .వెంకట్రావు, టిడ్కో పిడి బి. చిన్నోడు, ఉద్యాన శాఖ అధికారి జే జ్యోతి, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

ఒప్పంద పని విధానం వ్యవస్థీకృతం చేసే పరిస్థితుల్లో పోరు తప్పదు

విశాలాంధ్ర-విజయవాడ: ఒప్పంద పద్ధతిలో కార్మికులతో పని చేయించే విధానం వ్యవస్థీకృతం చేసే పరిస్థి తుల్లో పోరు తప్ప మరో మార్గం లేదని ప్రముఖ కార్మికనేత, కర్నాటక హైకోర్టు న్యాయవాది బాలన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉభయ ఐఎఫ్‌టీయూ సంస్థలు శుక్రవారం విజయవాడ ఎంబీవీకే భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకి రెండు ఐఎఫ్‌టీయూ సంస్థల రాష్ట్ర నాయకులు ఏం. వెంకటేశ్వర్లు, ఏసు అధ్యక్షత వహిం చారు. బాలన్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు అన్ని రంగాలలో శాశ్వత ఉద్యోగ, కార్మికుల సంఖ్య 15 శాతానికి తగ్గితే ఒప్పంద, పొరుగుసేవల కార్మికుల సంఖ్య 85 శాతానికి పెంచేసాన్నారు. ఈ కాంట్రాక్టు వ్యవస్థను కాపాడానికి, కార్పొరేట్లకు దోచిపెట్టడానికే నాలుగు లేబరు కోడ్‌లు మోదీ ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. ఇప్టూ జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్ మాట్లాడుతూ రెండు ఐఎఫ్‌టీయూ సంస్థలు త్వరలో విలీనం కాబోతున్న సానుకూల స్థితిలో ఈ సదస్సును ఉభయ ఇప్టూ సంస్థలు నిర్వహిస్తున్నాయని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సదస్సులో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ మోటారు, హమాలీ వంటి అసంఘటిత వర్గాల కార్మికుల సంక్షేమ బోర్డులు ప్రభుత్వం ఏర్పాటు చేయించుకునేందుకు ఆందోళన లకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ సదస్సులో ఇప్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి భారతి తదితరులు ప్రసంగించారు.